



TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 25 సోమవారం, జనవరి 26, 2026 , పేజీలు - 12 వెల : 2/-


# మున్సిపల్ ఎన్నికల వేళ అనూహ్య నిర్ణయం

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారు తున్నా యి. సీఎం రేవంత్ ఇప్పటికే మంత్రులకు జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను అప్పగించారు. జిల్లాల పర్యటనలకు సిద్ధం అయ్యారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ లు హైదరాబాద్ లో మకాం వేసి మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ ని సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పురపోరులో సత్తా చాటాలని భావిస్తో ంది.మున్సిపల్ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొద లైంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. పార్టీలు సైతం కార్యాచరణ వేగవంతం చేసాయి. నేరుగా సీఎం రేవంత్ మున్సిపల్ ఎన్నికల కోసం జిల్లాల వారీగా కసరత్తు చేస్తున్నారు. అభ్యర్థుల ఖరారు నుంచి గెలుపు వరకు మంత్రులకు బాధ్యతలను సీఎం అప్పగించారు. జిల్లా పర్యటనల్లో వరాలు ప్రకటిస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్ సైతం ఈ పుర పోరును సీరియస్ గా తీసుకుంది. ఈ ఫలితాలు మంత్రుల సమర్థతకు పరీక్షగా మారనున్నాయి. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఈ ఫలితాలు కీలకంగా మారనున్నాయి. కాగా, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ ఎస్.. బీజేపీ సైతం ఈ ఎన్నికల కోసం తమ వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఇందు కోసం తాజాగా మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్ సమావేశం అయ్యారు.కీలక నిర్ణయాలు కేసీఆర్ సూచనల మేరకు కేటీఆర్, హరీష్ మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను స్వీకరించారు. తాజాగా...మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఇన్‌ఛార్జులను నియమించింది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా సమన్వయ కర్తల జాబితాను ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# జల సంకల్పానికి మోదీ సలాం



**అనంతపురం :** కరవుతో కుంగిపోయిన ప్రాంతాల్లో కూడా... ప్రజల సంకల్పం ఉంటే మార్పు సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యను తట్టుకుని నిలబడేందుకు చేపట్టిన స్వచ్ఛంద ప్రయత్నాలను ఆయన హృదయపూర్వకంగా ప్రశంసించారు. ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు.వర్షపాతం తీవ్రంగా తగ్గిపోవడంతో అనంతపురం ప్రాంతంలో నీటి ఎద్దడి సాధారణ సమస్యగా మారిందని ప్రధాని గుర్తు చేశారు. అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అక్కడి ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు పది కంటే ఎక్కువ చెరువులు, పేర్కొన్నారు.

# మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్.. జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం



**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, పొందుపరిచి ఉన్నాయని అన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠా త్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో కవిత నాయకత్వంలో జాగృతి సైతం ఎన్నికల బరిలో దిగేలా నిర్ణయం తీసుకుంది. పార్టీ గుర్తు ఖరారు చేసింది. కాగా, ఇప్పుడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కవిత ఇచ్చిన ఓపెన్ ఆఫర్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది.జాగృతి సంస్థ రాజకీయంగా ఎంట్రీ ఇస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ సమయంలో కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ లో చేరనుందనే ప్రచారం పైన తీవ్రం గా స్పందించారు. తాను కాంగ్రెస్ లో ఎందుకు చేరుతానని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. మహేష్ గౌడ్ తన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని.. మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్ ఇచ్చారు.టార్గెట్ హరీష్‌కాగా, మరోసారి హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సృజన్ రెడ్డికి కాం( టాక్టర్లు ఇప్పించింది ఆయన పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావునే కారణమని చెప్పారు. అదే సమయంలో సృజన్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా అంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని వ్యాఖ్యా నించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవవ ానించటమేనని చెప్పుకొచ్చారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీ శ్‌రావు అంటున్నారని... రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జర పాలని ఆయన అంటున్నారని..

అంటే కేసీ ఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు బాధ అంతా కమీషన్ల కోసమే అని కవిత ఆరోపించారు.

## మందు బాబులకు అలర్ట్

# వైన్స్, బార్లు బంద్



**న్యూఢిల్లీ:** మద్యం ప్రియులకు అలర్ట్. దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా జనవరి 26న మద్యం విక్రయాలకు పూర్తిస్థాయి బ్రేక్ పడనుంది. జాతీయ పర్వదినాన్ని పురస్కరి ంచుకుని ప్రభుత్వం రేపటి రోజును డ్రై డేగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వైన్ షాపులు లిక్కర్ దుకాణాలు, బార్లు పూర్తిగా మూత పడనున్నాయి. ప్రజా శాంతి భద్రతలు, వేడుకల నిర్వహణ సజావుగా సాగాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.రిపబ్లిక్ డే రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వైన్ షాపుల యజమానులు వినియో గదారులకు సమాచారం అందిస్తూ షాపుల వద్ద నోటీసులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి సంవత్సరం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో మద్యం అమ్మకాలను నిలిపివేయడం పరిపాటిగా కొనసాగుతోంది. గణతంత్ర దినోత్సవంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి సందర్భాల్లో కూడా ఇదే విధమైన ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నిర్ణయంతో ఒక్కరోజు పాటు మద్యం విక్రయాలకు విరామం లభించనుంది.డ్రై డే ముగిసిన అనంతరం జనవరి 27 నుంచి సాధారణంగా మద్యం విక్రయాలు పునఃప్రారంభం కానున్నాయి.

# సీఎం రేవంత్ కు హరీష్ అనూహ్య డిమాండ్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అటు ఎన్నికల సంఘం.. ఇటు రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ఫోన్ ట్యాపింగ్, సింగరేణ్ గనుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ సమయంలో సీఎం రేవంత్ కు బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ అనూహ్య డిమాండ్ చేసారు.

ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడని ఆరోపిం చారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపో యాయని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని హరీష్ వ్యాఖ్యానించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని హరీష్ డిమాండ్ చేశారు.కాగా, డిప్యూటీ సీఎం భట్టి లబ్ధిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావిం చారు. సింగరేణి ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్ వేసారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయట పడకుండా.. భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధనాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్స్ సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్స్‌కు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారు పదవి, మంతెన అనూహ్య నిర్ణయం




**అమరావతి :** ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం తాజాగా ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ప్రత్యేకంగా ఆశ్రమం నిర్వహణతో పాటుగా ఆరోగ్య పరమైన సూచనలు.. సలహాలు ఇవ్వటం ద్వారా మంతెన ప్రముఖ గుర్తింపు పొందారు. తాజాగా సీఎం చంద్రబాబు తో మంతెన సమావేశమయ్యారు. ఈ సమయంలో ప్రకృతి వైద్య సలహాదారుగా తన బాధ్యతల పైన చర్చించారు. అదే సమయంలో సలహాదారు హోదాలో తన నిర్ణయం ఏంటో వెల్లడించారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనుభవాన్ని వినియోగించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. డాక్టర్ రాజు రెండే ళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానా లపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. మంతెన ఇప్పటికే అమరావతి సమీపంలో మంతెన ఆరోగ్యాలయం పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంతెన సత్యనారాయణ రాజు సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజు కు సూచించారు.

దీనికి స్పందనగా మంతెన తన అభిప్రా యాలను వెల్లడించారు. తాను ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే, హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటా యని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో.. మంతెన తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు, కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని స్పష్టం చేసారు. చివరకు మంతెన అభిప్రాయాలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

## తిరుమల కిటకిట, ఓకే రోజు ఏడు వాహనాల్లో

# శ్రీవారి దివ్య దర్శనం



**తిరుమల :** రథసప్తమి వేళ తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి సన్నిధిలో ఈ రోజు సూర్య జయంతి (రథస ప్తమి) పర్వదినం ఘనంగా జరుగుతోంది. బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. శ్రీ మలయప్ప స్వామి వారు (కోనేటిరాయుడు) ఏడు విభిన్న వాప నాలపై (సప్త వాహన సేవలు) తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దివ్య దర్శనం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రముఖ ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు కొనసాగుతున్నాయి.తిరుమలలో రథసప్తమి ఒక చిన్న బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. స్వామి వారి దర్శనం కోసం నిన్న సాయంత్రం నుంచే భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉన్నారు. టీటీడీ అధికారులు భక్తులకు అన్నప్రసాదం, పానీయాలు పంపిణీ చేస్తున్నారు. గ్యాలరీలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో స్వామివారి సేవలు ప్రారంభమయ్యాయి. సూర్యోదయ సమయంలో సూర్యప్రభపై శ్రీవారిని దర్శించడం భక్తులకు అద్భుత అనుభూతిని కలిగించింది. తర్వాత చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హంస వాహనం, అశ్వ వాహనం, గజ వాహనం వంటి వాహనాలపై స్వామి వారు ఈ రోజు ఊరేగుతారు. రాత్రి 8:00 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో ఈ దివ్య వాహన సేవలు ముగుస్తాయి. ఈ వేడుక నేపథ్యంలో ఆలయ మహద్వారం నుంచి స్వామివారి సన్నిధి వరకు వర్ణరంజిత పుష్పాలు, విద్యుత్? దీపాలతో అలంకరించారు. ఇందుకు పది టన్నుల సంప్రదాయ పువ్వులు వినియోగించారు.పెరిగిన భక్తుల రద్దీస్వామివారు విహరించనున్న తిరువీధుల్లో సకల ఏర్పాట్లూ చేపట్టారు.

# ఆధార్ కార్డు లేనందున గర్భిణీకి వైద్యం నిరాకరిస్తున్నారనే వార్త అవాస్తవం

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ఆధార్ కార్డు లేకపోవడంతో గర్భిణీకి వైద్యం నిరాకరిస్తున్నారన్న వార్తలో ఎలాంటి వాస్తవం లేదని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 23 సంవత్సరాల గర్భిణీ ఉబిడి రేఖకు ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు పరీక్షలు, టీఫా స్కానింగ్ తో పాటు గర్భిణీకి చేయవలసిన అన్ని పరీక్షలూ సమయం ప్రకారం నిర్వహించామని, వైద్య పరీక్షల్లో ఆమెకు ఎలాంటి జాప్యం జరగలేదని, గర్భిణికి అవసరమయ్యే అన్ని మందులు అందజేశామని తెలిపారు. ఏఎన్ఎం, ఆశ, వైద్య సిబ్బంది గర్భిణీకి ఇవ్వవలసిన ప్రతి సమాచారాన్ని ఇస్తూ, అవగాహన కల్పిస్తూ వచ్చారని, ఆమె ఆరోగ్య రికార్డు కూడా భద్రం చేశామని తెలిపారు. ఆరోగ్య పరీక్షలకు వచ్చిన సమయంలో ఆధార్ కార్డు ఉంటే తీసుకురమ్మని మాత్రమే సూచించామని, కార్డు తెస్తేనే వైద్యం చేస్తామని ఎప్పుడూ తెలుపలేదని అన్నారు. గర్భిణీ ఉబిడి రేఖ, ఆమె గర్భంలోని శిశువు ఆరోగ్యంగా ఉన్నారని, డెలివరీ అంచనా తేదీ 15.02.2026 గా ఉందని, మాత శిశు సంరక్షణ కేంద్రంలో ఆమెకు డెలివరీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల సేవలు నిరాకరించడం అనే వార్తలో ఎలాంటి వాస్తవమూ లేదని, ఇలాంటి వార్తల వల్ల పేదప్రజల్లో అభద్రతాభావం వస్తుందని, ఇలాంటి వార్తలను ఎవరూ నమ్మవద్దని మీడియాకు ప్రకటనలో కోరారు.ఆధార్ నంబర్ లేకుండా, అటెండర్లు లేకుండా ఏంసిఎచ్/ జిజిఎచ్ లో చికిత్స కోసం వచ్చే రోగులకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సేవలు నిరాకరించబడవని స్పష్టం చేశారు. నర్సింగ్ సిబ్బంది, రోగి సంరక్షణ, ఇతర సిబ్బంది సహాయంతో అత్యంత ఆరోగ్య సంరక్షణ అందిస్తున్నామని వివరించారు. 2026 జనవరిలో ఇప్పటివరకు 2 కేసులు ఆధార్ కార్డు లేకుండా కరీంనగర్‌లోని ఏంసిఎచ్/ జిజిఎచ్ లో డెలివరీ అయ్యాయని తెలిపారు. గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు మొత్తం 71 మంది గర్భిణీ స్త్రీలకు ఆధార్ కార్డు లేకుండానే కరీంనగర్‌లోని ఏంసిఎచ్/ జిజిఎచ్ లో చికిత్స అందించామన్నారు.ఈ సందర్భంగా గర్భిణీ ఉబిడి రేఖకి ప్రభుత్వ ఆసుపత్రులలో అందించిన చికిత్స వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు.

- ఉబిడి రేఖ వివరాలు 29.09.2025 న వీజఐ పోర్టల్ నమోదు చేశారు. ఆమె ఐడి నెంబరు. 050100422208385. ఆమెకు తల్లి, పిల్లల రక్షణ కార్డును కూడా అందజేశారు. నాలుగో నెల గర్భ సమయంలో నమోదు పూర్తయింది.లో 1, వీజఐ లో 3 పరీక్షలు జరిగాయి.
- 22.10.2025న కరీంనగర్‌లోని వీజి చెకప్ కోసం వచ్చారు. ఆమెను గైనకాలజిస్ట్ నెం. (32543) చూశారు. జదీూ, థైరాయిడ్ ప్రొఫైల్, ూ+ు పరీక్షలు చేశారు.

ఉబిడి రేఖ అందించిన చికిత్స,మాత్రలు
1. ట్యాబ్. ఐరన్ ఫోలిక్ యాసిడ్, (రోజువారీ ఒకసారి)
2. ట్యాబ్. కాల్షియం, (రోజువారీ ఒకసారి)
3. ట్యాబ్. దీ కాంప్లెక్స్ (రోజువారీ ఒకసారి)

- ఆమె 13.11.2025న కరీంనగర్‌లోని వీజతదుపరి చెకప్ కోసం వచ్చారు. ఆమెను గైనకాలజిస్ట్ నం. (34774) చూశారు. ూవీూ 24.04.2025, జుణణ 01.02.2026.
- కరీంనగర్‌లోని వీజఐలో రేడియాలజిస్ట్ చికిత్స చేశారు. నివేదిక : సుమారు గర్భధారణ వయస్సు 26 వారాలు (ం లేదా – 5 రోజులు) కలిగిన సింగిల్ లైవ్ ఇంట్రాటూరైన్ పిండం.

గైనకాలజిస్ట్ ఆమెకు ఈ క్రింది చికిత్సను సూచించారు
1. ట్యాబ్. ఐరన్ ఫోలిక్ యాసిడ్, (రోజువారీ ఒకసారి)
2. ట్యాబ్. కాల్షియం, (రోజువారీ ఒకసారి)
3. ట్యాబ్. బి కాంప్లెక్స్ (రోజువారీ ఒకసారి)
4. ట్యాబ్. డాక్సినేట్ (రోజువారీ ఒకసారి)

- ఆమె 29.11.2025న కరీంనగర్?లోని వీజతదుపరి చెకప్ కోసం వచ్చారు. ఆమెను గైనకాలజిస్ట్ (యూనిట్ ూ్రూ నం. (36538) చూశారు. ఆమె దీూ 110/70బరువు 59 కిలోలు.

ఆమెకు ఈ క్రింది చికిత్స సూచించబడింది
1. ట్యాబ్. ఐరన్ ఫోలిక్ యాసిడ్, (రోజువారీ ఒకసారి)
2. ట్యాబ్. కాల్షియం, (రోజువారీ ఒకసారి)
3. ట్యాబ్. బి కాంప్లెక్స్ (రోజువారీ ఒకసారి)
4. ట్యాబ్. విటమిన్ సి (రోజువారీ ఒకసారి)

- ఆమె 15.12.2025న కరీంనగర్‌లోని వీజచెకప్ కోసం వచ్చారు. స్కానింగ్ పూర్తయింది. సుమారుగా 31 వారాల (ం లేదా1 రోజు) గర్భధారణ వయస్సు గల సింగిల్ లైవ్ ఇంట్రాటూరైన్ పిండం.
- ఆమె 22.12.2025న కరీంనగర్‌లోని వీజకి చెకప్ కోసం వచ్చారు. స్కానింగ్ పూర్తయింది. నివేదిక : సుమారుగా 33 వారాల (ం లేదా 2 రోజులు) గర్భధారణ వయస్సు గల సింగిల్ లైవ్ ఇంట్రాటూరైన్ పిండం.
- ఆమె మళ్ళీ 16.01.2026న కరీంనగర్‌లోని వీజచెకప్ కోసం వచ్చారు. ఆమెను గైనకాలజిస్ట్ నం. (1273) చూశారు. ఆమెకు గైనకాలజిస్ట్ ఈ కింది చికిత్సను సూచించారు.

1. ట్యాబ్. ఐరన్ ఫోలిక్ యాసిడ్, (రోజువారీ ఒకసారి)
2. ట్యాబ్. కాల్షియం, (రోజువారీ ఒకసారి)
3. ట్యాబ్. బి కాంప్లెక్స్ (రోజువారీ ఒకసారి)
4. అంబ్రోక్సిల్ సిరప్ ప్రతి నోటికి 10 మి.లీ.

అందువల్ల ఉబిడి రేఖ గారు ఈ ఆసుపత్రిని సందర్శించినప్పుడు ఎప్పుడూ చికిత్స నిరాకరించలేదని డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. డెలివరీ సమయంలో రోగి పత్రాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికి మాత్రమే సిబ్బంది ఆమెకు ఆధార్ కార్డు తీసుకోవాలని చెప్పారని పేర్కొన్నారు. దీనిని ఆమె పొరపాటుగా అర్థం చేసుకున్నారని తెలిపారు.

ఈ ప్రక్రియ గురించి తెలియక ఆమె స్థానిక నాయకుడికి సమాచారం ఇచ్చారని, అతను అనవసరంగా ఈ సమస్యను ఎత్తి చూపడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

అవసరమైన అన్నిసేవలు క్రమం తప్పకుండా అందిస్తున్నామని, ఈ కేసును బృందం, నిశితంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

రేఖ డెలివరీ అంచనా తేదీ 15.02.2026 గా ఉందని, ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఇంకా, అడ్మిషన్ సమయంలో సరైన గుర్తింపు లేకుండా 108 ద్వారా తీసుకురాబడిన అనేక కేసులను కరీంనగర్‌లో అత్యంత జాగ్రత్తగా చికిత్స పొందుతున్నారని తెలిపారు.

వాస్తవాలను ధృవీకరించకుండా ప్రచురించబడిన ఈ రకమైన వార్తలు కరీంనగర్‌లోని వీజలో అడ్మిట్ అవుతున్న ప్రజలకు అనవసరమైన భయాందోళనలను కలిగిస్తాయని పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

- వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు
- రథసప్తమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు
- సూర్యప్రభ వాహనసేవలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్









**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి 9 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నేడు రథసప్తమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యప్రభ వాహనసేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రికి చిరు సన్మానం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. గతంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మా ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. రాజకీయాలు అతీతంగా ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దాతలు, పూజ కార్యక్రమాలు, హోమాలు , అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర 28-31 మధ్య ఉన్నందున యాత్ర ఒకటో తారీకు ఉందని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు రవాణా శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్లోని 51 కేంద్రాల నుండి బస్సులు ఏర్పాటు చేసామని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆర్టీసీ 4 వేల బస్సులు నడుపుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం బద్రత అధికంగా ఉంటుందని, జాతరకి వెళ్ళే భక్తులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సులు గద్దెల వరకు వెళ్లే అవకాశం కల్పించామని తెలిపారు. జాతరలో పిల్లలు తప్పిపోకుండా ఉండడానికి పోలీస్ శాఖ క్యూ ఆర్ కోడ్ తీసుకొచ్చిందని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రశ్నించగా మా ప్రభుత్వం ఎవరిపై కక్ష పూరితంగా వ్యవహరించడం లేదన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ ప్రమేయం గాని, ప్రజా ప్రతినిధులు ప్రమేయం గాని ఉండదని అన్నారు. గత ప్రభుత్వంలో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు మార్చుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కూడా అలా జరుగుతుందని గత పాలకులు భావిస్తున్నారని, అలాంటి పరిస్థితి ఉండదని, రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు సహా ఎవరి ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరు గుతుందని, సెలెక్ట్ ఎలెక్ట్ ఎంపిక ద్వారా జరుగు తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# డివిజన్ వాసుల సమస్యల పరిష్కారమే ధ్యేయందఆకుల నర్మదా నరసన్న





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** అధికారం ఉన్నా, అధికారం లేకున్నా డివిజన్ వాసుల సమస్యల పరిష్కారమే ధ్యేయమ ంటు న్నారు. ప్రజా సేవకు పదవితో సంబంధం లేదని తన ప్రత్యే కతను చాటుతూ ముందుకు సాగుతున్నారు. డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే తన ధ్యేయమంటున్నారు ఆకుల నర్మద నరసన్న పటేల్, కరీంనగర్ కార్పొరేషన్ 11వ డివిజన్ సిట్టింగ్ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు. ప్రజా ప్రతినిధిగా నిత్యం డివిజన్ వాసులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. ఎండాకాలం రాకముందే డివిజన్లోని పలు కాలనీలతో పాటు కొత్తగా కార్పొరేషన్ విలీనమైన ఎన్జీవోస్ కాలనీలో నల్లా నీటి సమస్యను అయా కాలనీల వాసులు ఆకుల నర్సన్న దృష్టికి తీసుకురాగా స్పందించిన నర్సన్న మున్సిపల్ అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. రానున్న వేసవికాలంలో పరిస్థితి జఠిలం కాకముందే నూతనంగా పైపు లైన్లు వేసి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సమాయత్తమయ్యారు. ఇందులో భాగంగానే రథసప్తమిని పురస్కరించుకొని, 11 డివిజన్లోని ఎన్జీవోస్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను నరసన్న పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గత 2020 కి ముందు రాంపూర్ ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. కార్పొరేటర్ గా 11వ డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, పట్టణంలో డివిజన్ ను స్మార్ట్ డివిజన్ గా తీర్చిదిద్దానని తెలిపారు. డివిజన్లో పెండింగ్లో ఉన్న రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశమిచ్చి, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. 11వ డివిజన్ ను కరీంనగర్లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వాసవి డైమండ్ క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

- నిరుపేద ఆర్యవైశ్య కార్మికునికి మోటర్ రిక్షా వితరణ..



**చర్చ:వైరా :**వైరాలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి డైమండ్ క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన రిక్షా కార్మికుడు మిట్టపల్లి దామోదర్ కుటుంబానికి జీవనోపాధికై మోటార్ రిక్షా ని వితరణగా అందించారు.. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావుఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు (వాసు) , వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ వైరా మండల అధ్యక్షుడు మిట్టపల్లి. కిరణ్ కుమార్ వాసవి డైమండ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లిరవి,కొల్లా రాంబాబు, నూకల ప్రసాద రావు, గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నరసింహారావు, మిట్టపల్లి జగన్ మోహన్ రావు, రంగా సింహాద్రి,కొప్పురావూరి శబ రినాథ్ రఘువీర్, అవినాష్, గజ్జలభాస్కర్, గ్రందే విశ్వేశ్వరరావు, బోనగిరి సతీష్, ఆర్యవైశ్య యు వజన సంఘం అధ్యక్షులు కొణతాలపల్లి వెంకట సుజిత్, ఉదత శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీ మహాలక్ష్మి , ప్రధాన కార్యదర్శి రాయలఅన్నపూర్ణ, కోశాధికారి మిట్టపల్లి సుధారాణి, సుగ్గల మాధవి, రాయల రోజా, వెచ్చ.మంగతయారు, మౌనిక, తదితరులు పాల్గొన్నారు

# 16 వార్డుకు సై అంటున్న అన్వర్ పాషా

## రెబల్ గా పోటీ ఇవ్వబోతున్న యువత



**చర్చ:వైరా :**రానున్న వైరా మున్సిపాలిటీ త్వరలో జరగనున్న ఎన్నికలలో 16 వ వార్డ్ కు పోటీ చేసేందుకు సై అంటున్న షేక్ అన్వర్ పాషా. ఈసారి బీసీ జనరల్ రావడంతో యువత పోటీ చేయడానికి ఆసక్తి చూపు తున్నారు, ఇతను ముస్లిం మైనార్టీ చెందిన బిడ్డగా గుర్తించారు. ప్రజలకు కూడా చేదోడు వాదోడుగా వారి యొక్క అవసరాలను తీరుస్తూ తనకున్న మంచితనాన్ని చాటుతు 16 వార్డుకు పోటీ చేసేందుకు ముందు అడుగు వేస్తున్నారు. ఓటర్లు కూడా యువత వైపే మొగ్గు చూపు తున్నారు,ప్రజలు కూడా గెలుపు గుర్రాల వైపే చూస్తున్నారు. ప్రజల అభిమానం ఆశీర్వాదంతో. ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం తనకు ఇవ్వాలని కోరుతున్నారు.ఇ సారి అందరూ కూడా కొత్తదనాన్ని కోరుకుంటున్నారు,సో దాని కోసం అందరు కూడా క్షేత్ర స్థాయిలో గట్టి పోటీ ఇచ్చేందుకు సై అంటున్నారు...

ఈ రాచరిక, అన్యాయ అక్రమ పాలనకి స్వస్తి చెప్పు రాజ్యాంగం కి అనుగుణంగా పని చేసే యువత ముందుకు రావటం హర్షణీయం..

# ప్రైవేట్ పీఈటీల క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కణ





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న నిర్వహించే పిపిఈటిఏ సూపర్ సిక్స్ క్రికెట్ లీగ్ పోటీల వాల్ పోస్టర్ ను మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. కరీంనగర్లోని గంగుల నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో గంగుల కమలాకర్ ను జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

జిల్లాలోని ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులకు అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తానని గంగుల అన్నారు. ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు గంగుల. ప్రస్తుత కాలంలో క్రీడలకు ఆదరణ పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని ప్రైవేట్ పీఈటీలకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పిఈటి పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 1న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు, ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతమ్ రెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్, ముఖ్య సలహాదారు సిలివేరి మహేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఎం పొత్తు ఖరారు



**చర్చ:వైరా :** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం పొత్తు ఖరారైంది ఆదివారం బోడిపూడి వెంకటేశ్వరరావు భవన్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పట్టణ అధ్యక్షులు మద్దెల రవి సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు వనమా విశ్వేశ్వరరావు సిపిఎం నాయకులు భూక్య వీరభద్రం సుంకర సుధాకర్ కొంగర సుధాకర్ మాజీ ఎంపీపీ బొంతు సమత ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో వైరా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో టిఆర్ఎస్ సిపిఎం కలిసి పోటీ చేసేందుకు పొత్తును నిర్ణయించారు బిఆర్ఎస్ శ్రేణులు సిపిఎం శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి విజయమే పరంపరగా కొనసాగాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు దీంతో వైరా మున్సిపాలిటీలో కొన్ని రోజులుగా జరుగుతున్న సిపిఎం పొత్తు బారాసతో ఖరారైంది ఈ సమావేశంలో మాదినేని దుర్గాప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు దొంతబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వైరా లో ఘనంగా కల్వ సుజాత జన్మదిన వేడుకలు

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**చర్చ:వైరా :** వైరా మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పుట్టినరోజు వేడుకలను జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు అనంతరం వైరాలోని ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత నిండా నూరేళ్లు నిండు జీవితాన్ని గడిపి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం కల్వ సుజాత పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి శ్రీనివాసరావు వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు జివివి రవికుమార్ సెక్రటరీ జి చరణ్ కుమార్ ట్రెజరర్ బండారు కృష్ణారావు జిల్లా అధికారి రాయల నాగేశ్వరరావు జిల్లా బాధ్యులు తాటికొండ రాము ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు మైలవరపు శ్రీనివాసరావు అనుమోలు భాస్కరరావు అనుమోలు ప్రభాకర్ రావు అనుమోలు శ్రీనివాసరావు గుండెల శరన్ చలపతిఆత్మకూరు శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# వైరా మునిసిపల్ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ ఆశావాహుల దరఖాస్తుల వెల్లువ



**చర్చ:వైరా :** వైరా మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీ చేసేందుకు బిఆర్ఎస్ ఆశావాహులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు ఆదివారం వైరా మునిసిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ ప్రారంభించారు అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్న అభ్యర్థులను దరఖాస్తు చేసుకోమనగా సుమారు 20 వార్డులకు గాను 63 దరఖాస్తులు అందినట్లు తెలిపారు ఆశావహులు స్థానిక పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు వనమా విశ్వేశ్వర రావు పట్టణ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి నూకల వాసు కామినేని శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ మోరంపూడి ప్రసాద్ కొత్త వెంకటేశ్వరరావు వాసంగలపాటి శివ కారుకొండ బోస్ వల్లపు రాము భానోత్ కృష్ణ, అదూరి ప్రేమ్ కుమార్, అప్పం సురేష్ మేదరమెట్ల రాము తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ
- పలువురి శుభాకాంక్షలు




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరీంనగర్ లో ఘనంగా వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్

- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్
- కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 'వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్' ముఖ్య అతిథిగా హాజరైన సిపి గౌష్ ఆలం, ఐపిఎస్







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ పోలీస్ కమిషనర్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వార్షిక డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించి పరేడ్‌ను పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి సిపి ప్రసంగిస్తూ.. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ అన్యువల్ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా సిబ్బందికి వృత్తిపరమైన శిక్షణను పునరుద్ధ రించడం జరుగుతుందని తెలిపారు. బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత, ఇలాంటి వార్షిక శిక్షణా తరగతులు పోలీసుల్లో మరింత నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, దీనివల్ల ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించవచ్చని అన్నారు. గత నాలుగు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో సిబ్బందికి క్షేత్రస్థాయి విధులకు సంబంధించిన పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చారన్నారు. వివిధ రకాల తుపాకుల వినియోగం, వాటి మెయింటెనెన్స్‌పై ప్రత్యేక శిక్షణ, ఖైదీలను కోర్టులకు లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు, భద్రతా గార్డుగా మరియు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ నిర్వహించాల్సిన బాధ్యతలు, అత్యవసర సమయాల్లో గురి తప్పకుండా ఫైరింగ్ చేసే విధానంపై ప్రాక్టికల్ శిక్షణ అందించామని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులు మరియు సిబ్బందిని సిపి ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన ఇలాంటి శిక్షణలు పోలీసు వ్యవస్థ పటిష్టతకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఆర్.ఐ. పరిపాలన రజినీ కాంత్, కమిషనరేట్ పరిధిలోని పలువురు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా వేములవాడ తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి పనులు

- పనులను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్








**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధిలో కీలకమైన తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండటంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ బ్రిడ్జి పూర్తయితే వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి. తిప్పాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. వేములవాడ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బ్రిడ్జి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి వంతెన నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, వేములవాడ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న ఆలయానికి ఇప్పటికే ముఖ్యమంత్రి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేశారని, ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు నిర్మాణాలను చేపట్టామని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

- ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్రస్థాయి అవార్డు







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధి విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధి కారికి అభినందనలు తెలిపారు.

ఈ అవార్డు జిల్లా ఎన్ని కల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బ ందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామ ర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

- కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి జాతర విజయవంతానికి కృషి చేయాలి..
- సల్లంగా చూడు సమ్మక్క తల్లీ..
- అమ్మా.. కరీంనగర్ ప్రజలపై
- మీ దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- రేకుర్తిలోని సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న వెలిచాల..







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ నగరంలోని రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. ఆదివారం రేకుర్తిలోని సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను రాజేందర్ రావు దర్శిం కుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు జాతర ఏర్పాట్లను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈఓ, సంబంధిత అధికారులకు రాజేందర్ రావు సూచించారు. అదనంగా సౌకర్యాలు ఏమైనా అవసరం ఉంటే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడతానని, జాతరకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూస్తానని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పనిచేయాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీస్సులు కరీంనగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. కరీంనగర్ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో రాబోయే రోజుల్లో కరీంనగర్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. రాజేంద్ర రావుకు జాతర కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ అధ్యక్షుడు అస్తపురం దీక్షిత్, 20వ డివిజన్ అధ్యక్షుడు అస్తపురం రమేష్, 20వ డివిజన్ ఇంచార్జ్ అస్తపురం తిరుమల, స్థానిక నేతలు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

- అల్గునూర్ లో బీఆర్ఎస్ కు దక్కా
- గోపు గెలుపు పక్కా
- బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ తో సహా పలువురు నేతలు
- కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ పురపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ కారొ ్పరేటర్ చల్లా రవీందర్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, టెంపుల్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్యతో పాటు అనేక మంది గులాబీ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం అల్గునూర్ చౌరస్తాలో 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అల్గునూర్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెగించి కొట్లాడగలిగే సత్తాగల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపు కోసం బేషరతుగా మద్దతిచ్చేందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన అల్గునూర్ ప్రజలు గోపు మల్లారెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. తన మాదిరిగానే రాజకీయాల్లో వెన్నంటి ఉంటున్న గోపు మల్లారెడ్డిని కూడా గెలిపించి కాంగ్రెస్ పార్టీని గౌరవించాలన్నారు. అల్గునూరు గ్రామంపైన, ప్రజలపైన తనకు ఎనలేని ప్రేమ ఉందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే విషయంలో ఏ లోటు రానివ్వకుండా చూసుకుం టానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను, సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో హామీల మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లలోపు వాడకందారులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు. గోపు మల్లారెడ్డి ఎప్పుడూ తన స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలహితం, గ్రామాభివృద్ధికి తపన పడుతుంటాడని, ఇందు కోసం పట్టుదలతో పనులు సాధించు కోగలుగుతాడని, పనుల సాధనలో గోపు మల్లారెడ్డి జగమొండిగా వ్యవహరిస్తారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని నిరంతరం ఆరాటపడే గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపైనే ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గోపు మల్లారెడ్డితో చాలా ఏళ్లుగా తనకు అనుబంధం ఉందని, ఎప్పు డూ తన కోసం కాకుండా ప్రజల కోసం, గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటాడని అన్నారు. ప్రజల కోసం పాటుపడే వ్యక్తిని గెలిపించుకుంటే సమస్యలు తీరుతాయన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వద్దకు గోపు మల్లారెడ్డి పలుమార్లు వచ్చారని, ఇప్పటికే 50 లక్షలకు పైగా సుడా నుంచి నిధులు మంజూరు చేసినట్టు నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆప్యాయత, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల అభిప్రాయాల మేరకు గోపు మల్లారెడ్డి గెలుపు ఖాయమైందని అన్నారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ అల్గునూరును మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్టు తెలిపారు. తాను ఎప్పుడూ సొంత పనుల కోసం పాకు లాడలేదని, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూనే ఉన్నానన్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధిలో పొన్నం హస్తం



చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక శాసన సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి జరుగుతున్న అభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందించేలా నన్ను దీవించాలని హుస్నాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.హుస్నాబాద్ ఒకే అంశానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృధి జరిగేలా చర్యలు తీసుకుంటున్న.

హుస్నాబాద్ అంటే వెంటనే స్పందించేలా రాష్ట్రంలో మంచి గుర్తింపు తీసుకొస్తున్న.పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు శాసన సభ నియోజకవర్గల కంటే హుస్నాబాద్ లోనే 23 వేల మెజారిటీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుండి మెజారిటీ ఇచ్చారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 3090 ఎకరాలకు 3070 ఎకరాలకు పేమెంట్ ఐపోయింది.గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం.హుస్నాబాద్ కరీంనగర్ మధ్య నాలుగు లైన్ ల రహదారి వేసుకుంటున్నాం .ఎలకతుర్తి సిద్దిపేట మధ్య జాతీయ రహదారు పనులు వేగవంతం చేశాం.హుస్నాబాద్ అక్కన్నపేట కు నాలుగు లైన్ ల రోడ్డు వేస్తున్నాం.తాగునీటి సమస్య పరిష్కారం చేసుకున్నాం.250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది..పీజీ కాలేజీ వస్తుంది.ఇక్కడే సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ ఉండనున్నారు.చౌటపల్లి వద్ద ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ వస్తుంది..అక్కడ భూములకు సంబంధించి రైతులకు పేమెంట్ చేయడం జరుగుతుంది.హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం. మరింత ఆహ్లాదకరంగా ఉండేలా పర్యాటక ప్రాంతం చేస్తున్నాం.

కొత్త చెరువు 7.79 కోట్లు ,పల్లె చెరువు ,ఎల్లమ్మ చెరువు కాలువల పునరుద్ధరణకు మరో 3 కోట్లు మంజూరు అయ్యాయి.హుస్నాబాద్ లో 32 సెంటీమీటర్ల వర్షం పడితే డ్రైనేజీ సమస్య వచ్చింది. ముఖ్యమంత్రి గారిని కోరితే శాశ్వత పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు చేస్తున్నాం.ఎల్లమ్మ చెరువు నుండి డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్ ద్వారా తాగునీటికి ఏర్పాట్లు చేస్తున్నాం.అభివృద్ధి లో కుల సంఘాల భవనాలు,మున్సిపాలిటీ సుందరీకరణ ,అర్బన్ ఫారెస్ట్ ట్రెక్కింగ్ ,రాయికల్ వాటర్ ఫాల్స్,మహా సముద్రం గండి , భైరవ స్వామి గుడి ఇలా టూరిజం గా అభివృద్ధి చేస్తున్నాం.ఇండోర్ స్టేడియం వద్ద స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తాం.

మోడల్ స్కూల్ పక్కన ఉన్న ఖాళీ ప్రాంతంలో చిల్డ్రన్ పార్క్ కి శంకుస్థాపన చేస్తున్నాం.దేవతల బావి ,పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేస్తున్నాం.

నల్ల వాడుతున్న వారికే పన్ను ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం.

హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి ముఖ్యమంత్రి తో శంకుస్థాపన చేసుకున్నాం. శాశ్వత భవనాలు నిర్మాణం చేసుకు ంటున్నాం.8.5 కోట్లతో ఆర్టీఏ కార్యాలయం శంకుస్థాపన చేసుకున్నాం.తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆరు ఎకరాల స్థలం కేటాయించడంనారా చంద్రబాబు నాయుడు ప్రామిస్ చేశారు ఇక్కడ ఇస్తామనిఎలుకతుర్తి జంక్షన్ అభివృద్ధి చేసుకున్నాం నవోదయ పాఠశాల తీసుకొస్తున్నాం.హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతామని అప్పటి పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. కచ్చితంగా కలుస్తాం.అప్పటి ఎమ్మెల్యే సతీష్ బాబు హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో కలుపుతుంటే ఏం చేశారు.స్వయంగా ముఖ్యమంత్రి గారు మీ ఇంట్లో ఉండేవారు హుస్నాబాద్ ప్రాంతానికి ఒక్క విద్య సంస్థ అయిన తెచ్చార...? డిగ్రీ కాలేజీ భవనం నిర్మించుకున్నప్పటికీ ఎందుకు షిఫ్ట్ చేయలేదు.ఏటిసి కి శంకుస్థాపన చేసుకున్నాం.అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి 20 ఎకరాల స్థలం త్వరలో కేటాయిస్తాం.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇక్కడ స్టేడియం నిర్మిస్తామని చెప్పారు.గతంలో వారి అభివృద్ధి. ఇప్పుడు ఈ రెండు సంవత్సరాల కాలంలో నేను చేసిన అభివృద్ధి గమనించండి.నాకు అండగా ఉండండి. మరింత అభివృద్ధి చేస్తా.హుస్నాబాద్ ఆరోగ్య నియోజకవర్గంగా ఉండాలని నియోజకవర్గ మొత్తం స్టీల్ బ్యాంక్ ఇచ్చాం.. ఎవరికైనా అనారోగ్యం అయితే మా మనిషి పెట్టి హైదరాబాద్ లో చికిత్స అందిస్తున్నాం.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల్లో ఏడు మెడికల్ కాలేజీలను దత్తత ఇచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.పాలిటెక్నిక్ కాలేజీ కిరణ్ కుమార్ రెడ్డి హయంలోనే వచ్చింది.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోరుతున్న. వివక్ష లేకుండా మా అభ్యర్థులను గెలిపించండి.10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు. మేము నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయి.టౌన్ లో 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.మేము అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.ఇది ఎన్నికల కొరకు కాదు నిరంతర ప్రక్రియదేశం లో 29 రాష్ట్రాలకు సన్న బియ్యం పంపిణీ ఒక తెలంగాణ లోనే ఇస్తున్నాం.హుస్నాబాద్ పట్టణంలో 80 శాతానికి పైగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం. ఇప్పటి వరకు 9 వేల కోట్ల రూపాయలు విలువైన ప్రయాణం చేశారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నాం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో అనేక కార్యక్రమాలు పథకాలు చేపట్టాం.గిరిజనులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం.

ఈ ప్రాంతంలో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం.

ఎలుకతుర్తి ఎమ్మార్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నాం. కోహెడ లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నాం.రైతు భరోసా, రైతు రుణమాఫీ చేశాం.ఉద్యోగాలు భర్తీ చేశాం.మార్కెట్ లు అభివృద్ధి చేస్తున్నాం.ఆయిల్ ఫామ్ ప్రోత్సహిస్తున్నాం.

మీరు ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ కొనసాగిస్తున్నాం.మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తాం.

మీరు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే జిల్లాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వంలో చర్చ వచ్చిన తర్వాత శాసన సభ లో మా మంత్రి మాట్లాడిన తర్వాత జిల్లాల చర్చ జరిగింది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్పారు.హుస్నాబాద్ లో రికార్డ్ స్థాయిలో వర్షం పడి ధాన్యం కొట్టుకుపోతే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం.జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం చేశాం.

రాష్ట్ర వ్యాప్తంగా 121 మున్సిపాలిటీ లలో మంత్రులకు , ఎమ్మెల్యే లకు , అధికారులకు రిజర్వేషన్లు పై సంబంధం లేదని చెప్పాను. ఆశావహులు పోటీ చేయాలనుకునే వారు ఉన్న.. రిజర్వేషన్లు పారదర్శకంగా జరిగింది.గత ప్రభుత్వం రిజర్వేషన్లు వారికి అనుకూలంగా ఎక్కడికక్కడ మార్చుకున్నారేమో.ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.హుస్నాబాద్ అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వదించారు.సర్పంచ్ ఎన్నికలు ,పార్లమెంట్ ఎన్నికలు ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలిపినట్టు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో అండగా నిలవండి మాకు మద్దతు తెలపండి.

# సత్తుపల్లిమున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పార్టీ పోటీకి సిద్ధం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు..



చర్చ, సత్తుపల్లి: ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సత్తుపల్లి పట్టణంలో పేదల సమస్యలపై కార్మికుల సమస్యలపై బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు తెలిపారు.సిపిఐ సత్తుపల్లి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం విశ్వశాంతి స్కూల్ నందు టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహంతుల్లా అధ్యక్ష తన జరిగింది ఈ సందర్భంగా సింగు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ కలిసి పనిచే చేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని అదే ఒరవడి కొనసాగించాలని తద్వారా మున్సిపాలిటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని ఫలితాలు సాధించే అవకాశం ఉందని అందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ఆ పార్టీతో కలిసి పని చేస్తామని లేదంటే కలిసివచ్చే భావసారూప్యతగలిగిన పార్టీలతో కలిసి ముందుకు వెళదామని అని వివరించారు.సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ముఖ్యంగా సింగరేణి నిర్వాసితుల సమస్యలపై సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అదేవిధంగా పట్టణంలో అనేక రంగాల కార్మికుల్లో సిపిఐ ప్రజాసంఘాలు విస్తరించి పనిచేస్తున్నాయని ఫుట్పాత్ వ్యాపారులు ఆటో కార్మికులు తాపీ వర్కర్స్ పెయింటింగ్ వర్కర్స్, మధ్యాహ్న భోజన వర్కర్స్ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పని చేస్తున్న సిపిఐ పార్టీని ఎన్నికల్లో మున్సిపాలిటీకి పంపడం ద్వారా ప్రజా సమస్యలపై ఇంకా మాట్లాడే అవకాశాన్ని కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు పట్టణంలో ఇప్పటికే ఆరు వార్డులు గుర్తించమని ఇంకా రెండో మూడో గుర్తించి వీటిల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహమతుల్లా, రామారావు,

మండల కమిటీ సభ్యులు బసవయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుగ్లాంపల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్



చర్చ,సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు సుగ్లాంపల్లిలో సితార హాస్పిటల్ వారి సౌజన్యంతో, 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పైగా స్థానికులు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈర్ల శేఖర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాంప్‌లో బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌కు సహకరించిన సితార హాస్పిటల్ యాజమాన్యానికి 1వ వార్డు ప్రజల తరపున ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ వైద్యుడు డా. జాదవ్ రాజ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డా. సుప్రజతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, తిరుపతి రావు, కలవేన రమేష్, కనుకుల సంతోష్, జంగ సతీష్, కొప్పుల నాగార్జున, అడిచర్ల పవన్, లక్ష్మీనారాయణ, పాపని సురేష్, తూడి శ్రీనివాస్, మారం అంజయ్య, చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి




చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో విశాలసహకర పరపతి సంఘం వారిచే ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.ప్రభుత్వ కనీస మద్దతు ధర 8 వేలకు క్వింటాలు తో కందులు తూకం వేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,ఇతర ముఖ్య నేతలు.హుస్నాబాద్ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగింది.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర 8 వేలకు క్వింటాలు కందులు కొనుగోలు చేస్తుంది.రైతులు దళా రులకు కందులు అమ్మి మోసపోవద్దుమార్కెట్ యార్డు లోనే కందులు అమ్ముకోవాలి.కందులు కొనుగోలు జరిగిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కృషి మరువలేనిది




చర్చ బెల్లంపల్లి:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని 27,31,33,34 వార్డుల్లో అభిబవృద్ధి పనులకు రూ, 2 కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రాము, బండి లక్ష్మణ్ లెంకల శ్రీనివాస్, రామగిరి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్,అరుణ్ వాల్మీకి, గొడుగు రఘు లు పేర్కొన్నారు.ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. దశాబ్దాలుగా పట్టణంలోని రామ్ నగర్ హనుమాన్ బస్తీల్లో గల రామ్ నగర్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నడంతో ప్రతి వర్షాకాలంలో ప్రజలకు రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ రామ్ నగర్ వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించడం గొప్ప విషయం అన్నారు పట్టణంలో మార్పుల వార్డులతో పాటు ఇతర వార్డుల అభివృద్ధికి ఎమ్మెల్యే కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయించడం గొప్ప విషయం అన్నారు. నిధులు మంజూరు చేసినందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నైనిక రజువాను సత్కరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డికి ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా మొక్కను అందించింది. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోగల కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన భారతీయ జనతాపార్టీ ఎన్నికల విజయ సంకల్ప సభకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రంగాకిరణ్ సహకారంతో నైనిక రజువా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మొక్కను అందచేసి, ప్రకృతి పరిరక్షణ కోసం హరితదీక్ష వ్యవస్థాపకులు,మన్ కీ బాత్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రసంశలు లందుకున్న మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో తాను చేస్తున్న కృషిని మంత్రికి తెలియజేసింది. ఈ సందర్భంగా నైనిక రజువా ను కిషన్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను మున్ముందు మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ ఎన్నికల ఇన్‌చార్జి మార్తినేని ధర్మారావు, సీనియర్ నాయకులు విజయ్ చందర్ రెడ్డి, జివికె. మనోహర్, వాసుదేవరావు, గొడుగు శ్రీధర్, గుంపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందిన కాంప్లెక్స్ హెచెం శైలకుమారి






**చర్చ, సత్తుపల్లి:** ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శైలకుమారి విద్యాశాఖకార్యదర్శి యోగితారాణా మరియు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ అధికా రులకు వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు,సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పం దిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేక మైనప్పుడే సత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారినిప్ర శంసించారు. శాలువాజ్ఞాపికలతోఅభినందించారు.

ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యా యినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారిని సత్తుపల్లిఎం ఈఓఎన్. రాజేశ్వరరావు,మండల పరిధిలో గల కా ంప్లెక్స్ హెచెంలు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారి కి అభినందనలు తెలిపారు.

## ఓటు వజ్రాయుదం..18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి




**చర్చ,గోదావరిఖని:** ఓటర్లంతా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే నిజమైన పండుగ రోజని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని ఆదిశగా ఓటర్లను చైతన్య పరిచడమే జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని ఎలక్షన్ బూత్ స్థాయి అధికారి అర్థ రజిత అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం గోదావరిఖని ద్వారకా నగర్ లో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగాలంటే ప్రతిఒక్కరు సరైన పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి బావులు సింగరేణికే కేటాయించాలి

- నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ కిషన్‌రెడ్డికి వినతి
- అందజేసిన ఐఎఫ్‌టీయూ నాయకులు



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థకు అపారమైన బొగ్గు నిల్వలు, ఉత్పత్తి సామర్థ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నాయని ఐఎఫ్‌టీయూ నేతలు తెలిపారు. బొగ్గు గనులను వేలంలో అమ్మకానికి పెట్టడం విరమించి, సింగరేణి బావులను సింగరేణి సంస్థ ద్వారానే తవ్వకాలు నిర్వహించేలా కేటాయించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు. ఆదివారం మంత్రిని కలిసిన ఐఎఫ్‌టీయూ ప్రతినిధి బృందంలో గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ. కృష్ణ, జనరల్ సెక్రటరీ జే. సీతారామయ్య, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, ఎన్. సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు జేబీసీసీఐ నిర్ణయించిన హైపవర్ వేతనాలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్తంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు హానికరమని పేర్కొంటూ, వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు.

## వనం వీడి జన జీవనంలోకి

- సొంతూరు చేరిన మాజీ మావోయిస్టు చంద్రన్న..
- ఘన స్వాగతం పలికిన స్నేహితులు, కుటుంబసభ్యులు..




**చర్చ, పెద్దపల్లి:** మావోయిస్ట్ మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న లొంగిపోయిన అనంతరం తన సొంత గ్రామానికి చేరుకోవడంతో స్నేహి తులు,కుటుంబసభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రనన్న కుసొంత గ్రామంలో కుటుంబ సభ్యులు, తోటి మిత్రులను కలుసుకొని ఘన స్వాగతం పలికారు. స్నేహితులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడు తూదోపిడీ లేని నవ సమాజం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటానని అన్నారు. ఆనాడు నక్సలైట్ల వల్లే ప్రజల్లో ప్రశ్నించే తత్వం ఏర్పడిందన్నారు. దోపిడి, అసమానతలు ఉన్నన్ని రోజులు మావోయిస్టు సిద్ధాంతం అంతం కాదన్నారు. నేడు మావోయిస్టు పార్టీలో సంక్షోభం వచ్చిందని అన్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడడానికి నిరంతరం సిద్ధంగా ఉంటానని అన్నారు. బూర్జువా పార్టీలలో చేరను, ప్రాణం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వాదిగానే ఉంటూ , ప్రజా జీవితంలో కొనసాగుతానని స్పష్టం చేశారు.

## సత్తుపల్లిమున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పార్టీ పోటీకి సిద్ధం

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు..




**చర్చ, సత్తుపల్లి:** ప్రజా సమస్యలు పరిష్కారం కోసం సత్తుపల్లి పట్టణంలో పేదల సమస్యలపై కార్మికుల సమస్యలపై బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు తెలిపారు. సిపిఐ సత్తుపల్లి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం విశ్వశాంతి స్కూల్ నందు టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహంతుల్లా అధ్యక్ష తన జరిగింది ఈ సందర్భంగా సింగు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ కలిసి పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని అదే ఒరవడికొనసాగించాలని తద్వారా మున్సిపాలిటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని ఫలితాలు సాధించే అవకాశం ఉందని అందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ఆ పార్టీతో కలిసి పని చేస్తామని లేదంటే కలిసివచ్చే భావసారూప్యతగలిగిన పార్టీలతో కలిసి ముందుకు వెళదామని అని వివరించారు. సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ముఖ్యంగా సింగరేణి నిర్వాసితుల సమస్యలపై సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిందని అదేవిధంగా పట్టణంలో అనేక రంగాల కార్మికుల్లో సిపిఐ ప్రజాసంఘాలు విస్తరించి పనిచేస్తున్నాయని ఫుట్పాత్ వ్యాపారులు ఆటో కార్మికులు తాపీ వర్కర్స్ పెయింటింగ్ వర్కర్స్, మధ్యాహ్న భోజన వర్కర్స్ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పని చేస్తున్న సిపిఐ పార్టీని ఎన్నికల్లో మున్సిపాలిటీకి పంపడం ద్వారా ప్రజా సమస్యలపై ఇంకా మాట్లాడే అవకాశాన్ని కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు పట్టణంలో ఇప్పటికే ఆరు వార్డులు గుర్తించమని ఇంకా రెండో మూడో గుర్తించి వీటిల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, టౌన్ కమిటీ సభ్యులు ఎస్కే రహమతుల్లా, రామారావు, మండల కమిటీ సభ్యులు బసవయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉత్తమ అధికారులు, ఉద్యోగులు

- 77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేడు ప్రసంశా పత్రాలు అందజేత







**చర్చ, సత్తుపల్లి:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఎంపికైన ఏరియా ఉత్తమ అధికారి ,ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం) మరియు గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులు ప్రసంశా పత్రాలు అందుకోనున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారిగా జెవిఆర్ ఓసి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఎంపిక కాగా ఉత్తమ ఉద్యోగిగా కాట్ల వెంకటేశ్వర్లు, ఈపి ఆపరేటర్, జెవిఆర్ ఓసి. ఎంపిక అయ్యారు. మరియు గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా పల్లివేల సూర్య ప్రకాశ రావు, హెడ్ ఓర్మెన్, జెవిఆర్ ఓసి.××, నీల్లపాల రామా రావు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), జెవిఆర్ ఓసి. కేడం కోటేశ్వర్, కన్వేయర్ ఆపరేటర్, కిష్టారం ఓసీ, గంగాధరణి నాగేశ్వర్ రావు. హెడ్ ఓర్మెన్, కిష్టారం ఓసి, అయులూరి ప్రభు శేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, జె.వి.ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి 26.01.2026న జనరల్ మేనేజర్ కార్యాలయం సత్తుపల్లి నందు ఉదయం 09.30గంటలకు జరుగు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతులమీదుగా సనామ్నం జరుగును. అలాగే సత్తుపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా జెవిఆర్ ఓసి.ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ కి మరియు ఉత్తమ ఉద్యోగిగా కాట్ల వెంకటేశ్వర్లు, ఈపి ఆపరేటర్, జెవిఆర్ ఓసి.కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ ఐఎఎస్ చే సన్మానం జరుపబడును అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో జిఎం కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## కొత్త భూగర్భ గనుల ఏర్పాటుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కూనంనేని విజ్ఞప్తి

- సింగరేణి కార్మికులకు రూ. 30 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి
- కార్మికులకు రూ. 10 వేల కనీస పెన్షన్, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన కూనంనేని
- సింగరేణి క్వార్టర్లను మాజీ కార్మికులకే కేటాయించాలి
- ఇల్లందు గెస్ట్ హౌస్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయిన ఎమ్మెల్యే కూనంనేని
- సింగరేణి సమస్యలపై కేంద్రానికి గళం వినిపించిన కూనంనేని సాంబశివరావు





**చర్చ, కొత్తగూడెం:** కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా, ఇల్లందు గెస్ట్ హౌస్‌లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలతో కూడిన మెమోరాండంను మంత్రికి అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడిన కూనంనేని, సింగరేణి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు పెనగడప, పూనుకుడుచెలక, రాంపూర్, గుండాలలో తక్షణమే కొత్త భూగర్భ బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు రూ. 30 లక్షల వడ్డీ లేని గృహ రుణాలను అందించాలని, అలాగే పదవీ విరమణ చేసిన వారికి కనీస పెన్షన్ రూ. 10 వేలకు తగ్గకుండా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పాత సింగరేణి క్వార్టర్లను కూల్చివేయకుండా, ప్రస్తుతం నివసిస్తున్న మాజీ కార్మికులకే వాటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికుల కార్పొరేట్ మెడికల్ బోర్డును ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని కోరారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపిస్తూనే, కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని కూనంనేని స్పష్టం చేశారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి
ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు నెరేళ్ల రమేష్, పి.సత్య నారాయణ చారి, వున్నారు.

## నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

: జిల్లా ఆహార భద్రతాధికారి శరత్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని చిన్న మరియు పెద్ద ఆహార వ్యాపార సంస్థలకు ఫోన్ ద్వారా కొంతమంది వ్యక్తులు తమను ఆహార భద్రత శాఖకు చెందిన అధికారులుగా పరిచయం చేసుకుని అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక వ్యక్తి తనను "ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ నాయుడు"గా పరిచయం చేసుకుంటూ మొబైల్ నంబర్ 8886397761 నుండి ఆహార వ్యాపార దారులకు ఫోన్ చేసి డబ్బులు కోరుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తికి ఆహార భద్రత శాఖతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలియజేశారు.

అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఇలాంటి ఫోన్ కాల్స్?ను నమ్మవద్దని, ఫోన్, యూపీఐ లేదా నగదు రూపంలో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దని జిల్లా ఆహార భద్రత శాఖ సూచిస్తోంది. అధికారుల పేరుతో డబ్బులు అడగడం పూర్తిగా మోసంగా భావించాల్సిందిగా తెలియజేశారు. ఆహార భద్రత శాఖకు సంబంధించిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు మరియు ఫీజులు కేవలం అధికారిక విధానంలో మాత్రమే వసూలు చేయబడతాయని, వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా ఎలాంటి చెల్లింపులు ఉండవని మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ ఫోన్ కాల్స్ లేదా మోసపూరిత ప్రయత్నాలు ఎదురైనట్లయితే వెంటనే జిల్లా ఆహార భద్రత శాఖ, పాల్వంచలోని ఐడీఓసీ కార్యాలయం, రూమ్ నెంబర్ ఖీ-3 వద్ద సమాచారం అందించాలని వ్యాపారదారులకు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర బంజారాల 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' మహాజాతర

- జాతరకు తరలిరానున్న యావత్ హిందూ సమాజం
- అన్ని అనుమతులతో జాతర నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు
- వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు (భోగ్ బండారో)
- జాతరకు సహకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
- సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి
- విలేకరుల సమావేశంలో బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరూ నాయక్





**చర్చ, చుంచుపల్లి:** బంజారాల ఆరాధ్య దైవాలు అయిన 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' అమ్మవార్ల మహాజాతర ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వారం రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్‌పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నట్లు బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్‌చైర్మన్ బానోత్ వీరూ నాయక్ తెలిపారు. ఈ మహాజాతరకు యావత్ హిందూ సమాజం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్ కాలనీలోని జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్? హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరూ నాయక్ మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల క్రాస్‌రోడ్ కొత్తూరు గ్రామ సమీపంలో నిర్వహించతలపెట్టిన ఈ మహాజాతరకు ప్రభుత్వ శాఖల నుండి అనుమతి పొందడం జరిగిందని తెలిపారు. తొలుత ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన జాతర కొన్ని అనివార్య కారణాల వలన ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా పడిందని వివరించారు. మహాజాతరలో భాగంగా ఈనెల 28వ తేదీ నుండి ప్రత్యేక హోమాలు, శాంతి పూజలు (బోగ్ బండారో) జరుపనున్నామని పేర్కొన్నారు. ఈ మహాజాతరకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. బంజారాల ఆరాధ్య దైవాలు అయిన మేరేమా జగదంబ భవాని, జ్వాల్ప భవాని, హింగ్లా భవాని, తుల్జా భవాని, కేంకాలి భవాని, ధ్వాలంగళ్ భవాని, మత్రాల్ భవానిలకు వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, భోగ్‌బండారో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాజాతర సందర్భంగా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకుంటామన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష వి. పాటిల్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులను కలిసి జాతరకు అవసరమైన అనుమతులు కోరుతూ విన్నవించగా, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొందరు కావాలని జాతర నిర్వహణపై అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. బంజారా సంఘాల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘటిత, అసంఘటిత రంగాల నాయకులు, కార్యకర్తలతోపాటు రాజకీయ నాయకుల అండదండలు, సహాయ సహకారాలతో ఈ మహాజాతరను విజయవంతం చేసేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. హిందూ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందిం చేందుకుగాను బంజారాలుగా తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ జయంతి నిర్వహణకుగాను ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మహాజాతరకు హిందూ బంధువులు, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్షిరామ్, గుగులోత్ కేశవ్, బానోత్ గణేష్ మహరాజ్, ట్రెజరర్ బానోత్ రమేష్, కో--కన్వీనర్ బానోత్ గోబ్రియానాయక్, బానోత్ మోహన్ నాయక్, మాళోత్ శివ నాయక్, మాళోత్ శంకర్, గుగులోత్ భద్రునాయక్, బానోత్ మంచ్యా నాయక్, లావుడ్య హన్మంతు నాయక్, భూక్య రాము, మహిళా విభాగం కో--కన్వీనర్లు భూక్య రుక్మిణి, భట్టు మంజుల, మాళోత్ గంసీ, హోలావత్ రుక్మిణి, జాటోత్ భరత్, ధరావత్ నర్సింహా, సోషల్ మీడియా వినోద్ నాయక్, వెంకట్‌లు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే బరిలో...

- 29వ డివిజన్ లో పోటీ చేస్తున్న చదలవాడ సూరి
- ప్రజలనుంచి విశేష జనాదరణ...



**చర్చ, కొత్తగూడెం:** నా డివిజన్లోని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని... గత పాలకులు చేసిందేమి లేదని, మీకు న్యాయం చేయాలనీ, మీకు అందరికి అందుబాటులో ఉంటానని చదలవాడ సూరి విజ్ఞప్తి చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న 29వ డివిజన్ ప్రతి ఒక పార్టీ నుంచి ఒక అభ్యర్థి నిలబడతారు. అందులో గతంలో పోటీ చేసినటువంటి మాజీ కౌన్సిలర్స్ కూడా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాబట్టి 29వ డివిజన్ ప్రజలు... గతంలో మాజీ కౌన్సిలర్స్ జనాలని ఎంత పీడించుకొని తిన్నారనేది మీ అందరికీ తెలిసిన విషయమే... కొత్త మీటర్ పెట్టాలంటే 20,000 రూపాయలు తీసుకున్నారని ఆరోపించారు. అలాగే ఇంటి నెంబర్ కావాలంటే 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు వసూళ్లు చేశారు క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా 2000 నుంచి 5000 వరకు వసూళ్లు చేశారని ఆరోపించారు. ఎక్కడా కూడా గత వార్డు ప్రజలకు ఇప్పుడు డివిజన్ అయింది కాబట్టి డివిజన్ ప్రజలకు అన్యాయమే జరుగుతుంది తప్ప ఎక్కడ న్యాయం జరిగినట్టు బాగుపడటం లేదు 29వ డివిజన్ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్న ప్రజా ప్రతినిధులు ఎవరు అయితే మనకి న్యాయం చేస్తారు అని అనుకునే వారికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి ప్రజలందరికీ ఓటు అనే ఆయుధం అందించారు.

దానిని మనం ఆలోచన చేసి మనకి ఎవరైతే న్యాయం చేస్తారో అని చూసుకొని ఎవరైతే డబ్బులు అడగకుండా మనకు పని చేస్తారని ఆ ఒక్క ఓ టుని సరైన వ్యక్తికి వేయాలని 29వ డివిజన్ ప్రజలందరినీ కోరు కుం టూ మరొక్కసారి

పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం (ఈరోజు) జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలు పొందాయన్నారు. అదేవిధంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)కు అవసరమైన కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఎలక్టోరల్ అధికారులుగా ఎంపికైన తాసిల్దార్లు, జిల్లా మాస్టర్ ట్రైనర్ కు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లను ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహనను మరింత పెంచాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు..



**చర్చ,రామగుండం:** రాముని గుండాల కొండపై శ్రీ వేంకటేశ్వర స్వామీ సన్నిధిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగ జరిగాయిఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నారసింహ సుదర్శన హోమం నరేష్ ఆచార్యులు ,వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రథ సప్తమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి అమ్మవార్లతో సూర్యప్రభ వాహనముపై కొండపై ఆలయ మాడ వీధులలో పల్లకీ ద్వారా కోలాటం, భజన సంకీర్తనలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.అనంతరం శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ళకు చక్రస్నానం, సంప్రోక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు సింగరేణి స్కాట్ మాస్టర్స్ రోవర్స్ ఉచితంగా సేవలందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, మేడి తిరుపతి, శివప్రసాద్, గంగాధర్, సంజీవరెడ్డి, నరేష్, శ్రీనివాస్ సింగరేణి అధికారులు హనుమంతరావు, రమేష్ అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

ఇట్లు

మేడి తిరుపతి

ప్రధాన కార్యదర్శి

శ్రీరామ పాద క్షేత్ర శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, రాముని గుండాల కొండ రామగుండం

# దోమల నివారణకై చర్యలు..



**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మండల పరిధి లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ వేము కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణకై చర్యలు చేపట్టారు. ఆదివారం పంచాయతీ పరిధిలో అన్ని రోడ్లలో పంచాయతీ సిబ్బందితో దోమల మందు పిచికారి చేయించారు. గ్రామంలో డ్రైనేజీలు శుభ్రపరిచి, మురుగునీరు నిల్వ లేకుండా పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఇండ్లలో పాడుబడ్డ కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, గాజు సీసాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను సర్పంచ్ కోరారు ఇప్పటికే గ్రామంలో.ఇప్పటి వరకు మూడు సార్లు దోమల మందు పిచికారి చేయించినట్లు తెలిపారు. పరిసరాలు శుభ్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొట్టే స్వరూపను గెలిపించండి.. అభివృద్ధికి పట్టం కట్టండి

- 24వ వార్డు కౌన్సిలర్ గా కొట్టే స్వరూపకి కాంగ్రెస్ టికెట్ ఖరారు
- కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి :ఎమ్మెల్యే విజయ రమణరావు



**చర్చ, పెద్దపల్లి :** పట్టణం 24వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే కొట్టే స్వరూప సదానందంను భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో రూ. 81 లక్షల రూపాయల యూడీఐఎఫ్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ.. కొట్టే స్వరూప సదానందంను, పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే స్వరూపను 24 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ళ మల్లన్నకు సూచించారు. కొట్టే స్వరూపను కౌన్సిలర్ గా గెలిపించాలని, 24 వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి మున్సిపల్ 24 వ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామని హామీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 24 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొట్టే స్వరూప మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ల మల్లన్న సహకారంతో, తాను మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. 24వ వార్డు ప్రజలు తనను కౌన్సిలర్ గా గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చైన్స్ స్నాచర్ ను పట్టుకున్న పోలీసులు



**చర్చ:- హుస్నాబాద్:** ఒంటరిగా ఉంటున్న మహిళ మెడలో నుండి పుస్తెల తాడు దొంగతనం - నిందితుడు రిమాండ్ హుస్నాబాద్ సి ఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు గడిపే స్వప్న నివాసం అరెపల్లి,రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో ఆమె వంటింట్లో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుండి ఇంట్లోకి చొరబడిన ఆమెను పట్టుకున్నాడు. బాధితురాలు తేరుకుని వెనక్కి తిరిగి చూడగా, ఆ వ్యక్తి తన ముఖం గుర్తుపట్టకుండా మాస్క్ ధరించి, చేతులకు గ్లౌజులు వేసుకుని ఉన్నాడు.అతను ఒక్కసారిగా బాధితురాలి మెడలో ఉన్న సుమారు 2.5 తులాల బంగారు గొలుసును బలంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యాడని. ఈ క్రమంలో బాధితురాలి మెడకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేయగ , హుస్నాబాద్ పోలీసు వారు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు పుదారి శివ అని గుర్తించి రిమాండ్ చేయడం జరిగినదని సి ఐ శ్రీను తెలిపారు. నిందితుడి దగ్గర మొత్తం 50,000 రూపాయల నగదు , 60000 రూపాయల విలువగల కొత్త ఒప్పో ఫోన్, రియల్ మీ ఫోన్, పావు తుల పుస్తెలు , 25 గ్రాముల బంగారం లోన్ పెట్టిన బ్యాంకు రిసిప్ట్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ లక్ష్మ రెడ్డి తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన క్రైమ్ కానిస్టేబుల్ నరేష్ ను హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను అభినందించారు.

# నాంపల్లి అగ్ని ప్రమాదం.. మంటల్లో చిక్కుకున్న వారి ఆచూకీ లభ్యం




**హైదరాబాద్, జనవరి 25:** నాంపల్లి ఫర్నిచర్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారంతా మరణించారు. అందులో ఐదుగురి మృతదేహాలను పోలీసులు గుర్తించారు. బేబీ, నిఖిల్ మృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మిగిలిన మూడు మృతదేహాలను తరలించేందుకు పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో ఇద్దరిని పోలీసులు గుర్తించారు. ఇంతియాజ్ (28), హబీబ్?గా గుర్తించారు. వీరి మృతదేహాలను సైతం ఉస్మానియా ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ అగ్నిప్రమాదంలో వీరంతా మరణించడంతో.. వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.శనివారం నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్?లో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఫైరింజిన్ల సాయంతో మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది నిన్నటి నుంచి ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు చిక్కుకున్నారు. సెల్లారులోని వాచ్?మెన్ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు, మరో కుటుంబంలోని నలుగురు చిక్కుకున్నారు. వారి జాడ కోసం పోలీసులు వెతికారు. అలా ఐదు మృతదేహాలను గుర్తించారు. అయితే రెస్క్యూ ఆపరేషన్?కు పొగ, వేడి అడ్డంకిగా మారింది. మరోవైపు బిల్డింగ్ ముందు భాగాన్ని పోలీసులు తవ్వించారు. ముందు భాగంలో తవ్వడం ద్వారా సెల్లార్?లోకి వెళ్లడానికి పోలీసులు రూట్ క్లియర్ చేసిన విషయం విదితమే.

# నాంపల్లి అగ్నిప్రమాద ఘటనలో ఐదు మృతదేహాలు వెలికితీత




**హైదరాబాద్, జనవరి 25:** నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు ముగిశాయి. 22 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత.. ఐదు మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పలు అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. ..22గంటల రెస్క్యూ ఆపరేషన్?కి ఎండ్ కార్డ్ పడింది. నాంపల్లి ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాదం ఐదుగురిని బలి తీసుకుంది. ఇందులో ఇద్దరు చిన్నారులుండటం అందరినీ కలచి వేస్తుంది. బీబీ, ఇంతియాజ్, హబీబ్‌లతో పాటు చిన్నారులు ప్రణీత్, అఖిల్?ల మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.నాంపల్లి అగ్నిప్రమాదం మంటలు చల్లారాయి. భవనంలో చిక్కుకున్న ఐదుగురు మృతదేహాలు వెలికి తీశారు. శనివారం మధ్యాహ్నం ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. 22గంటలకు పైగా సెల్లార్?లో చిక్కుకుని ఐదుగురు మృత్యువాత పడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు అఖిల్?, ప్రణీత్? ఉన్నారు. మరో ముగ్గురు హబీబ్?, ఇంతియాజ్, బేబీగా గుర్తించారు. గుర్తుపట్టలేని స్థితిలో ఐదుగురి మృతదేహాలున్నాయి. ఉస్మానియా మార్చురీకి మృతదేహాల తరలించారు. ఐచీూ టెస్టుల తర్వాత మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.బిల్డింగ్ ఓనర్, ఫర్నిచర్ షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామన్నారు ఫైర్ డీజీ విక్రమ్ సింగ్. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ వినియోగిస్తున్నారని, మ్యాట్రెస్ తయారీ మెటీరియల్స్, రెగ్జిన్ సెల్లార్?లో ఉంచారని తెలిపారు. ఒక ఫ్యామిలీకి కూడా సెల్లార్?లో అకాంబిడేషన్ ఇచ్చారన్నారు. పార్కింగ్? కోసం ఉండే సెల్లార్ ఇలా వినియోగించడంపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కుమారస్వామి తంగరాజ్, మామిడి రామరెడ్డికి పద్మశ్రీ అవార్డులు..



**హైదరాబాద్, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2026 ఏడాదికి సంబంధించి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. 2026 ఏడాదికి సంబంధించి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డులకు 45 మందిని ఎంపిక చేసింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 25 జనవరి ఆదివారం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2026 ఏడాదికి సంబంధించి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. 2026 ఏడాదికి సంబంధించి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డులకు 45మందిని ఎంపిక చేసింది. దీనికి సంబంధించి 25 జనవరి ఆదివారం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. పద్మశ్రీ అవార్డులు భారతదేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి.. వివిధ రంగాలైన కళలు, విద్య, పరిశ్రమలు, సాహిత్యం, శాస్త్రం, క్రీడలు, సామాజిక సేవ, మొదలగు వాటిలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఏటా గణతంత్ర దినోత్సవం (జనవరి 26) సందర్భంగా ప్రకటిస్తారు. రాష్ట్రపతి భవన్?లో జరిగే ప్రత్యేక వేడుకలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రదానం చేస్తారు..ఈ ఏడాది తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు పద్మ అవార్డులు వరించాయి. డాక్టర్? కుమారస్వామి తంగరాజ్?కు పద్మశ్రీ వరించింది. హైదరాబాద్?లోని జఒవీదీలో పనిచేస్తున్న తంగరాజ్? కు.. జన్యుసంబంధ పరిశోధనలకు గాను పద్మశ్రీ అవార్డు దక్కింది.తెలంగాణకు చెందిన మామిడి రామరెడ్డికి పద్మశ్రీ అవార్డు దక్కింది. పాడి,పశుసంవర్ధక విభాగాల్లో సేవలకు గుర్తింపు లభించింది తంగరాజ్ ఎన్నో సేవలు.హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీలో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ తంగరాజ్.. జన్యు సంబం ధిత పరిశోధనల్లో ప్రపంచస్థాయి గుర్తింపు పొందారు. భారతీయ జనాభా జన్యు వైవిధ్యంపై ఆయన చేసిన లోతైన అధ్యయనాలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. దక్షిణ ఆసియా ప్రజల పూర్వీకుల మూలాలను కనుగొనడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే, వంశపారంపర్యంగా వచ్చే వ్యాధుల నిర్ధారణలో ఆయన చేసిన కృషికి గానూ ఈ పద్మశ్రీ పురస్కారం లభించింది. ప్రస్తుతం ఆయన సి.డి.ఎఫ్.డి డైరెక్టర్?గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# భాగ్యనగరం నడిబొడ్డులో డ్రగ్స్ కలకలం.. ఐదుగురు విద్యార్థులు అరెస్ట్..!



**హైదరాబాద్, జనవరి 25:** తెలంగాణలో డ్రగ్స్ నెట్‌వర్క్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎన్ని సీరియస్? వార్నింగ్?లు ఇస్తున్నా.. ఎంత మందిని అరెస్టు చేస్తున్నా.. ఎంతగా నిఘా పెడుతున్నా డ్రగ్స్? కేసులు మాత్రం ఆగడం లేదు. ఇటీవల ముఖ్యంగా కాలేజీ స్టూడెంట్సే ఈ డ్రగ్స్ కేసుల్లో పట్టుబడడం ఆందోళన కలిగిస్తోంది. ఈగల్ టీమ్ నిర్వహించే ఆపరేషన్లలో షాకింగ్ నిజాలు బయటపడుతున్నాయి.తెలంగాణలో డ్రగ్స్ నెట్?వర్క్?పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎన్ని సీరియస్? వార్నింగ్?లు ఇస్తున్నా.. ఎంత మందిని అరెస్టు చేస్తున్నా.. ఎంతగా నిఘా పెడుతున్నా డ్రగ్స్? కేసులు మాత్రం ఆగడం లేదు. ఇటీవల ముఖ్యంగా కాలేజీ స్టూడెంట్సే ఈ డ్రగ్స్ కేసుల్లో పట్టుబడడం ఆందోళన కలిగిస్తోంది. ఈగల్ టీమ్ నిర్వహించే ఆపరేషన్లలో షాకింగ్ నిజాలు బయటపడుతున్నాయి.తాజాగా హైదరాబాద్? మహానగరం నడిబొడ్డులో డ్రగ్స్ కలకలం సృష్టిస్తోంది. పంజాగుట్టలో పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకుంటూ దొరికిన వీళ్లంతా విద్యార్థులే కావడం విశేషం. ఒకే కాలేజ్?లో చదువుకుంటున్న విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటున్నారన్న సమాచారం పోలీసులు దాడులు నిర్వహించారు. దీంతో విద్యార్థులు రెడ్?హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. వీళ్ల నుంచి 10 గ్రాముల వీణహీూ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగార్జున సర్కిల్? దగ్గర ఈ డ్రగ్స్? దందాకి సంబంధించిన సమాచారం రావడంతో పోలీసులు సోదాలు చేసి వీరిని అరెస్టు చేశారు. వీళ్లకు డ్రగ్స్? ఎవరు సరఫరా చేస్తున్నారు.. ఈ నెట్?వర్క్?లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే దానిపై విచారణ చేస్తున్నారు. మరోవైపు ఈ డ్రగ్ కల్చర్?పై తెలంగాణ పోలీస్ శాఖ సీరియస్ యాక్షన్?కు దిగింది. నిందితులు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిస్తోంది. యువతను మత్తు ఊబిలోకి లాగుతున్న ఇలాంటి ముఠాల సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# ఓటు హక్కు విలువ తెలుసుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా, సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో






నూతన ఓటర్లతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే పాలకులను ఎన్నుకునే అత్యున్నత హక్కు ఓటు హక్కు అని అన్నారు. ప్రజల అభిప్రాయాలకు ఆమోద యోగ్యంగా, ఎక్కువమంది ఆదరణ పొందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించిందని తెలిపారు. గతంలో ఓటు హక్కు సాధన కోసం అనేక త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జాతీయ ఓటరు దినోత్సవం ప్రతి పౌరుడు ఓటు హక్కు విలువ, విశిష్టతను అవగాహన చేసుకునేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన పాత్రను గుర్తించేందుకు ఒక మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నూతన ఓటర్లు, యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నూతన ఓటర్లు, యువత, ప్రజలు, అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా "భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా మా ఓటు హక్కును వినియోగిస్తామని" ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగం, పై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య విలువలు, ఓటు ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ రైల్వే స్టేషన్ వరకు కొనసాగగా, ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువత, నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖల అధికారి పరంధామ రెడ్డి, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ , పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎన్నికల ట్రైనర్ సాయి కృష్ణ,ఎన్నికల సిబ్బంది నవీన్,సంబంధిత శాఖల అధికారులు,
జిల్లా యువజన మరి యు క్రీడల శాఖ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 3వ తేదీ నుండి

- తెలంగాణ రాష్ట్ర బంజారాల 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' మహాజాతర
- జాతరకు తరలిరానున్న యావత్ హిందూ సమాజం
- అన్ని అనుమతులతో జాతర నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు
- వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు (భోగ్‌బండారో)
- సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి
- విలేకరుల సమావేశంలో బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరూ నాయక్





**చర్చ;కొత్తగూడెం:** బంజారాల ఆరాధ్య దైవాలు అయిన 'శ్రీశ్రీశ్రీ సాతి భవాని' అమ్మవార్ల మహాజాతర ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వారం రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నట్లు బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ బానోత్ వీరూ నాయక్ తెలిపారు. ఈ మహాజాతరకు యావత్ హిం దూ సమాజం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్ కాలనీలోని జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరూ నాయక్ మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల క్రాస్‌రోడ్ కొత్తూరు గ్రామ సమీపంలో నిర్వహించతలపెట్టిన ఈ మహాజాతరకు ప్రభుత్వ శాఖల నుండి అనుమతి పొందడం జరిగిందని తెలిపారు. తొలుత ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన జాతర కొన్ని అనివార్య కారణాల వలన ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా పడిందని వివరించారు. మహాజాతరలో భాగంగా ఈనెల 28వ తేదీ నుండి ప్రత్యేక హోమాలు, శాంతి పూజలు (బోగ్ బండారో) జరుపనున్నామని పేర్కొన్నారు. ఈ మహాజాతరకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. బంజారాల ఆరాధ్య దైవాలు అయిన మేరేమా జగదంబ భవాని, జ్వాల్వ భవాని, హింగ్లా భవాని, తుల్జా భవాని, కేంకాలి భవాని, ధ్వాలంగళ్ భవాని, మత్రాల్ భవానిలకు వారం రోజులపాటు ప్రత్యేక పూజలు, భోగ్‌బండారో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాజాతర సందర్భంగా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకుంటామన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులను కలిసి జాతరకు అవసరమైన అనుమతులు కోరుతూ విన్నవి ంచగా, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సంద ర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొందరు కావాలని జాతర నిర్వహణపై అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. బంజారా సంఘాల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘటిత, అసంఘటిత రంగాల నాయకులు, కార్యకర్తలతోపాటు రాజకీయ నాయకుల అండ దండలు, సహాయ సహకారాలతో ఈ మహాజాతరను విజయవంతం చేసేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. హిందూ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకుగాను బంజారాలుగా తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నామన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్? జయంతి నిర్వహణకుగాను ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మహాజాతరకు హిందూ బంధువులు, బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్షిరామ్, గుగులోత్ కేశవ్, బానోత్ గణేష్ మహరాజ్, ట్రెజరర్ బానోత్ రమేష్, కోకన్వీనర్ బానోత్ గోబ్రియానాయక్, బానోత్ మోహన్ నాయక్, మాళోత్ శివ నాయక్, మాళోత్ శంకర్, గుగులోత్ భద్రునాయక్, బానోత్ మంచ్యా నాయక్, లావుడ్య హన్మంతు నాయక్, భూక్య రాము, మహిళా విభాగం కోకన్వీనర్లు భూక్య రుక్మిణి,
భట్టు మంజుల, మాళోత్ గంసీ, హాలావత్ రుక్మిణి, జాటోత్ భరత్, ధరావత్ న ర్సింహా, సోషల్ మీడియా వినోద్ నాయక్, వెంకట్‌లు పాల్గొన్నారు.

# కొత్త గనులు సింగరేణి కి ఇవ్వాలి,47 వేల కోట్ల బకాయిలను ఇప్పించండి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి




**చర్చ,సింగరేణి, కొత్తగూడెం :** సింగరేణి కి కొత్త గనులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి కి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ఇప్పించాలని కోరుతూ ఆదివారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కి గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సింగరేణి గుర్తింపు సంఘం, ప్రతినిధులు మరియు అధికారులతో ఇంటరాక్షన్ కార్యక్రమం ఏర్పాటు సందర్భంగా ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ పలు సమస్యలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా సింగరేణిలో కొత్త మైన్స్ రాకపోవడం వల్ల సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, అదేవిధంగా 47 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరగా ఇప్పించి సంస్థ మనుగడను కాపాడాలని కోరారు. మరియు కార్మికులు ఇన్కమ్ టాక్స్ సమస్యను ఎదుర్కొంటున్నారని, పర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు, సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిందని దానిని తగ్గించాలని కోరారు.సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి లేకపోవడం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉపయోగపడేలా ఒక చట్టం సర్క్యులర్ కూడా అమలు కావడం లేదని అన్నారు, అదేవిధంగా సింగరేణిని కాపాడుకోవాలంటే కొత్త బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని,చీకటి సూర్యుల సమస్యలు తరితగతిన పరిష్కరించమని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో,కేంద్ర మంత్రి కి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, వంగ వెంకట్, రాంగోపాల్, రంగు శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, జనవరి 26, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు స్పాట్ డెడ్..




**గాంధీనగర్, జనవరి 25:** గుజరాత్ బనాస్కాంతా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అమీర్?గఢ్ తాలూకా ఇక్బాల్?గఢ్ సమీపంలోని పాలన్?పూర్ – అబు జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న ట్రక్కు.. అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనాన్ని ఢీ కొట్టింది. దాంతో కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని.. స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను పాలన్?పూర్ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద సమయంలో ఇన్నోవా కారులో తొమ్మిది మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా రాజస్థాన్?కు చెందిన వారని పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ప్రశాంత్ సుంబే వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోపాటు.. రాంగ్ సైడ్?లో వాహనం రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని జిల్లా ఎస్పీ వివరించారు. మృతదేహాలను పోస్ట్?మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు.

# పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి




**న్యూఢిల్లీ, జనవరి 24:** పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్? డిమాండ్? చేశారు. ఇక్కడ జరుగుతున్న ఏఐఏడబ్ల్యూయూ జాతీయ సమావేశాల్లో శనివారం ఆయన మాట్లాడుతూ.. గతేడాది తెచ్చిన కొత్త ఉపాధి చట్టం పేదలపై ప్రాణాంతక దాడిగా అభివర్ణించారు. కొత్త చట్టంలో హక్కులు, భద్రత లేదని, గ్రామీణ పేదలకు ఈ చట్టంతో తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పాత ఉపాధి హామీ చట్టం ద్వారా గత 15 ఏళ్లలో రూ.9.98 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, 4700 కోట్ల పనిదినాలు కల్పించారని తెలిపారు. కొత్త చట్టాన్ని వెనక్కి తీసుకునేందుకు రాబోయే నాలుగు నెలలు దేశవ్యాప్త పోరాటాలకు సిద్ధమవుతున్నామని, ఇందులోభాగంగా వచ్చే నెల 12న దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు.

# 45 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రకటించిన కేంద్రం




**న్యూఢిల్లీ, జనవరి 25:** కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. ఈసారి మొత్తం 45 మందికి పద్మశ్రీ అవార్డులు బహూకరించనుంది. తెలంగాణకు చెందిన మామిడి రమారెడ్డికి పద్మశ్రీ అవార్డు దక్కింది. పాడి, పశుసంవర్ధక విభాగాల్లో సేవలకు గానూ ఆమెకు పద్మశ్రీ వచ్చింది. జన్యు సంబంధ పరిశోధనలకు గానూ డాక్టర్ కుమారస్వామి తంగరాజుకు పద్మశ్రీ వచ్చింది. ఆయన హైదరాబాద్?లోని సీసీఎమ్?బీలో పని చేస్తున్నారు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్..



టోల్ ప్లాజాల వద్ద 70 శాతం డిస్కౌంట్.. కేవలం 30 శాతమే చెల్లించాలివాహనదారులకు భారీ గుడ్‌న్యూస్ అందించింది కేంద్ర ప్రభుత్వం. టోల్ ప్లాజాల గుండా వెళ్లే వాహనాలకు భారీ ఉపశమనం కలిగించింది. ఇప్పుడు 70 శాతం డిస్కౌంట్‌తో టోల్ ట్యాంక్స్ చెల్లించాల్సి ఉంటుంది. కేవలం 30 శాతం మాత్రమే చెల్లించాలి. ఇది..జాతీయ రహదారులపై ప్రయాణించే లక్షలాది మంది వాహనదారులకు ప్రభుత్వం పెద్ద ఉపశమనం ప్రకటించింది. ట్రాఫిక్ జామ్?లు, దుమ్ము, అసౌకర్యం కొనసాగుతున్నప్పటికీ రోడ్డు నిర్మాణ సమయంలో కూడా పూర్తి టోల్ టాక్స్?లు వసూలు చేస్తున్నారని ప్రజలు తరచుగా ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం టోల్ టాక్స్ నిబంధనలలో గణనీయమైన మార్పులు చేసింది. ప్రయాణికులపై భారాన్ని గణనీయంగా తగ్గించింది.నిర్మాణ సమయంలో ప్రత్యక్ష ప్రయోజనాలు:రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 2008 నాటి జాతీయ రహదారి రుసుము నియమాలను సవరించింది. దీని ప్రకారం, రెండు లేన్ల జాతీయ రహదారిని నాలుగు లేన్లు లేదా అంతకంటే ఎక్కువ వెడల్పు చేస్తుంటే ఆ కాలంలో వాహనదారుల నుండి పూర్తి టోల్ పన్ను వసూలు చేయరు. నిర్మాణం ప్రారంభం నుండి ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ప్రయాణికులు నిర్దేశించిన టోల్?లో 30 శాతం మాత్రమే చెల్లించాలి. దీంతో 70 శాతం తగ్గింపు లభిస్తుంది.

# ఓటర్ల జాబితాలో తప్పులుంటే బీఎల్‌వోలపై చర్యలు




**న్యూఢిల్లీ, జనవరి 24:** ఓటర్ల జాబితా తయారీలో క్షేత్ర స్థాయిలో పనిచేసే బూత్? లెవల్? అధికారి(బీఎల్?ఓ) కీలకం. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడడం, జాబితా తయారీ పారదర్శకంగా, విశ్వసనీయతను కలిగి ఉండడంపై ఎలక్షన్? కమిషన్?(ఈసీ) మరింతగా దృష్టి పెట్టింది. బీఎల్?ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఎన్నికల చట్టాలను ఉద్దేశ్యపూర్వకంగా ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేసింది. బీఎల్?ఓ నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డాడని జిల్లా ఎన్నికల అ?ధికారి భావిస్తే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) ఆమోదంతో ఎఫ్?ఐఆర్? నమోదు చేయవచ్చని తెలిపింది. ఇలాంటి కేసుల్లో క్రమశిక్షణ చర్యలను సీఈఓ ముందస్తు అనుమతి లేకుండా ముగించడానికి వీలులేదని పేర్కొంది.

# వయసు 18 ఏళ్లు నిండాక ఓటరుగా రిజిస్టర్ అవ్వండి.. యువతకు ప్రధాని మోదీ పిలుపు

**న్యూ ఢిల్లీ, జనవరి 25:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాని యువతకు ప్రత్యేక పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా రిజిస్టర్ అవ్వండని కోరారు. ఇది.. రాజ్యాంగపరమైన హక్కు మాత్రమే కాదు, భారత భవిష్యత్తును రూపొందించడంలో గొప్ప బాధ్యత కూడా అని మోదీ అన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఇవాళ జాతీయ ఓటర్ల దినోత్సవం (National Votersµ Day) ఘనంగా జరుగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యువతకు ప్రత్యేక పిలుపునిచ్చారు. మీ వయస్సు 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా రిజిస్టర్ అవ్వండని కోరారు. ఈ రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేదీ జనవరి 26కు ముందు రోజు కావడంతో, ఇది.. రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పించే అవకాశంగా తాను భావిస్తున్నానని ప్రధాని అన్నారు.ఇవాళ ప్రధాని మోదీ ఈ ఏడాది మొదటి 'మన్ కీ బాత్' (130వ ఎపిసోడ్)లో యువ ఓటర్ల నమోదు విషయంపై మాట్లాడారు. ఓటరు డెమాక్రసీ దేశానికి ఆత్మ అని, యువత ఓటరుగా మారినప్పుడు ఆ ఊరు, గ్రామం లేదా నగరం మొత్తం ఒక్కటై





స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు చెప్పాలని సూచించారు. ఇది ఓటు గురించి అవగాహన పెంచుతుందని ప్రధాని మోదీ చెప్పారు18 ఏళ్లు పూర్తయ్యాక ఓటరుగా రిజిస్టర్ అవ్వమని నా యువ స్నేహితులకు మళ్లీ పిలుపునిస్తున్నానని మోదీ అన్నారు.

ఓటరుగా ఉండటం కేవలం రాజ్యాంగపరమైన హక్కు మాత్రమే కాదు, భారత భవిష్యత్తును రూపొందించడంలో ప్రతి పౌరుడికి గొప్ప బాధ్యత కూడా అని మోదీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో గ్రాస్?రూట్ స్థాయిలో పనిచేసే వారందరినీ అభినందిస్తున్నానని, వారి కృషి వల్లే మన భారత ప్రజాస్వామ్యం బతికి ఉందని మోదీ చెప్పారు.అంతేకాదు, ఎక్స్ (ట్విట్టర్)లో కూడా ప్రధాని మోదీ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు. ఇది మన దేశ ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే రోజు ఇది. ఎన్నికల సంఘం సిబ్బందికి అభినందనలు. ఓటరుగా ఉండటం రాజ్యాంగ హక్కు మాత్రమే కాదు, భారత భవిష్యత్తును రూపొందించే ముఖ్య బాధ్యత. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో ఎల్లప్పుడూ పాల్గొని వికసిత భారత్ బలోపేతం చేద్దాం.' అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

# జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం.. ఈ రోజే ఎందుకు నిర్వహిస్తారంటే..

నేడు(జనవరి 25) జాతీయ ఓటరు దినోత్సవం. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతీ ఏటా ఇదే రోజున ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. ఇవాళ ఓటు హక్కుకు ఉండే ప్రాధాన్యత గురించి తెలియజేస్తూఅధికారులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. నేడు(జనవరి 25) జాతీయ ఓటరు దినోత్సవం(చీఫ్‌ఱశీఅఌశ్రీ ఎశీవతీం' ఖు౨). కేంద్ర ఎన్నికల సంఘం ప్రతీ ఏటా ఇదే రోజున ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. ఇవాళ ఓటు హక్కుకు ఉండే ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ అధికారులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2011లో ప్రారంభించారు. ఇక అప్పటి నుంచి ఏటా జనవరి 25వ తేదీన నేషనల్ ఓటర్స్ డే జరుపుకుంటున్నాం. అయితే జనవరి 25నే ఎందుకు నిర్వహిస్తారనే సందేహం చాలా మందిలో ఉంటుంది. అయితే దీని వెనుక ఉన్న అసలు కథ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..1950 జనవరి 25వ తేదీన జాతీయ ఎన్నికల సంఘం(సీఈసీ) ఏర్పాటు జరిగింది. ఈ క్రమంలో అనేక ఎన్నికలు నిర్వహించారు. అయితే కాలక్రమేణా 18 ఏళ్ల వయసు వచ్చిన వారంతా ఓటు హక్కు(శీబ్ష్ర జశీఅస్త్ర ×అఎఖు) పొందడానికి పెద్దగా ఆసక్తి చూపించక పోవడం, కొన్ని సందర్భాల్లో ఓటర్ల సంఖ్య 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడం ఎన్నికల సంఘం అధికారులు గుర్తించారు. ఇదే




విషయాన్ని 2011లో ఎన్నికల కమిషన్ మన్మోహన్ సింగ్ సర్కారుకు వివరించింది. దీంతో దీనిపై సుదీర్ఘంగా మన్మోహన్ ప్రభుత్వం చర్చించింది. దేశ యువత ఓటరుగా పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని భావించింది.ఈ ఉద్దేశంతో మన్మోహన్ సింగ్ సర్కారు 2011లో జనవరి25వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. ఇక అప్పటి నుంచి 25న భారతదేశంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటూ వస్తోంది. ఇవాళ(ఆదివారం)16వ జాతీయ ఓటరు దినోత్సవం. ఈ ఏడాది నేషనల్ ఓటర్స్ డే థీమ్ ఏంటంటే.. 'మై ఇండియా, మై ఓట్ ఓటు'. దీని ట్యాగ్?లైన్ 'భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువుగా పౌరుడు'. ఇక ఈ రోజున ఎన్నికల సంఘం ప్రజలు, విద్యార్థులకు ఓటు విలువ, ఎన్నికల ప్రాముఖ్యత గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తుంది. ఓటు ప్రాముఖ్యతతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి వివరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది.ఓటింగ్ ఎందుకు ముఖ్యం? భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అనే విషయం అందరికీ తెలుసు. ఇక్కడ పౌరులకు తమ నాయకులను ఎన్నుకునే అధికారం ఉంది. ఎన్నికల ద్వారా తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకుంటారు. ఓటు అనేది ప్రజలకు అభివృద్ధి కోసం, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రతినిధులను ఎన్నుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతి ఓటు ఎంతో ముఖ్యమైనదని, అది దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగలదని 'జాతీయ ఓటర్ల దినోత్సవం' పౌరులకు గుర్తు చేస్తుంది.ఓటింగ్ వయస్సులో మార్పు ప్రస్తుతం మన దేశంలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారు. అయితే గతంలో ఓటు వేయడానికి కనీస వయస్సు 21 సంవత్సరాలుగా ఉండేది. 1988లో అమల్లోకి వచ్చిన 61వ రాజ్యాంగ సవరణ ప్రకారం 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. ఈ మార్పు ఎక్కువ మంది యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడానికి వీలు కల్పించింది.

# గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉర్సులా వాన్ డెర్ లేయన్


**న్యూఢిల్లీ, జనవరి 25:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ ముస్తాబు అయింది. సోమవారం జరిగే ఈ వేడుకల్లో ముఖ్య అతిథి ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు.భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరగనున్నాయి. ఈ వేడుకల్లో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్??తోపాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు. ఇప్పటికే వీరు భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీ ఎయిర్ పోర్టులో వీరికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఘన స్వాగతం పలికారు. జనవరి 27న జరగనున్న16వ భారత్, ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి వీరు పాల్గొననున్నారు. భారత పర్యటనలో భాగంగా వీరు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. మరోవైపు ఈ గణతంత్ర వేడుకలకు ఢిల్లీలోని కర్తవ్య పథ్ ఇప్పటికే ముస్తాబు అయింది.ప్రతి ఏటా జనవరి 26వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా



ఏదో ఒక దేశానికి చెందిన ప్రముఖులు హాజరవుతూ వస్తున్న విషయం విదితమే. 2015 నుంచి ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రముఖులను ఒకసారి పరిశీలిస్తే..2015లో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొన్నారు. ఆయన ఈ పర్యటనతో భారత్, అమెరికా వ్యూహాత్మక మైత్రిని మరింత బలోపేతం చేసింది. 2016లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండ్ విచ్చేశారు. ఈ పర్యటన సందర్భంగా రాఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించిన రక్షణ ఒప్పందాలు.. ఇరు దేశాల మధ్య జరిగాయి.2017లో అబుదాబి ప్రిన్స్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ హాజరయ్యారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య ఆర్థిక, ఇంధన రంగాలతోపాటు పరస్పర పెట్టుబడులతో సంబంధాలు బలపడ్డాయి.2018లో ఆసియన్‌లో సభ్య దేశాల అధినేతలు ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇండో పసిఫిక్‌పై వారంతా దృష్టి సారించారు.2019లో దక్షిణాఫ్రికా దేశాధ్యక్షుడు సిరిల్ రామఫోసా హాజరయ్యారు. 2020లో బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో ఈ గణతంత్ర వేడుకలకు విచ్చేశారు.2021, 2022లో కోవిడ్ విజృంభించింది. ఈ నేపథ్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించ లేదు. ముఖ్య అతిథిగా ఏ దేశాధినేత హాజరు కాలేదు.2023లో ఈజిప్ట దేశాధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా హాజరయ్యారు. 2024లో ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య మరోసారి కీలక ఒప్పందాలు జరిగాయి.2025లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో వచ్చారు. దీంతో భారత్, ఇండోనేషియాలో మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయి.

# యూపీఎస్సీ కొత్త కేడర్ పాలసీ: జోనల్ వ్యవస్థ రద్దు, సివిల్స్‌లో మంచి ర్యాంక్ వచ్చినా దూరంగా ఉన్న రాష్ట్రాల్లో పోస్టింగ్..!

సివిల్స్ అభ్యర్థులకు కేంద్రం కొత్త రూల్ ను తీసుకొచ్చింది. ఇకపై జోన్లకు బదులు రాష్ట్రాలను అక్షర క్రమంలో నాలుగు గ్రూపులుగా విభజించింది. దీని వల్ల మంచి ర్యాంక్ వచ్చిన వారికి సొంత రాష్ట్రం కేడర్ దక్కకపోతే.. దూరంగా ఉన్న రాష్ట్రాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. దీని వల్ల సౌత్ వాళ్లు నార్త్?లో, నార్త్ వాళ్లు సౌత్?లో ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. జాతీయ సమగ్రత, పారదర్శకత కోసం ఈ మార్పులు తీసుకొచ్చినట్లు కేంద్రం ప్రకటించింది.సివిల్స్?కు ప్రిపేరయ్యే అభ్యర్థులకు ముఖ్యమైన అలర్ట్ ఇది. కేంద్ర ప్రభుత్వం పరిపాలన సంస్కరణల్లో భాగంగా.. ఆలిండియా అధికారుల కేటాయింపు విధానాన్ని మార్చేసింది. సివిల్స్ సర్వీసెస్???కు ఎంపికైన అభ్యర్థులకు ఇప్పటి వరకూ జోనల్ వ్యవస్థలో కేడర్




కేటాయిస్తున్నారు. ఇక నుంచి అక్షర క్రమంలో ఏర్పాటు చేసిన గ్రూపింగ్ విధానంలో సివిల్స్ క్యాండిడేట్లకు పోస్టింగులు ఇవ్వనున్నారు. వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకురావడం కోసం.. అన్ని రాష్ట్రాల కేడర్లు, జాయింట్ కేడర్లను ఆల్ఫాబెటికల్ క్రమంలో నాలుగు గ్రూపులుగా విభజించినట్లు డిపార్ట్?మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ప్రకటించింది.

# ఏపీ ప్రజలకు ప్రభుత్వం అదిరే గుడ్ న్యూస్.. రాష్ట్రంలో వారందరికీ ఉచిత సేవలు.. గ్రామాల్లో కూడా..




**ఆంధ్రప్రదేశ్ :**ఏపీలోని కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజలకు ఉపయోగపడేలా గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలను మరింతగా విస్తరించే ప్రయత్నం చేస్తోంది. ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా కూటమి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది.ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కిడ్నీ రోగులకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయం తీసుకుంది. కిడ్నీ రోగులు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం పట్టణాలు, సిటీలోని ఆస్పత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకోసం జర్నీ ఖర్చులతో పాటు ఆస్పత్రుల ఖర్చులు బోల్డెంత అవుతాయి. కిడ్నీ రోగులకు ఇది భారంతో కూడుకున్న పని. ఇక సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇది పెద్ద ఆర్థిక భారమని చెప్పవచ్చు. దీంతో కిడ్నీ రోగులకు భారీ ఊరట కలిగించింది ఏపీ ప్రభుత్వం. ఈ మేరకు ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు.13 కొత్త డయాలసిస్ కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా 13 డయాలసిస్ కేంద్రాలను కొత్తగా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సత్యకుమార్ యాదవ్ తాజాగా ప్రకటించారు. వీటిని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ అధ్వర్యంలో కొన్ని డయాలసిస్ కేంద్రాలు నడుస్తుండగా.. వీటితో కలిపి మొత్తం 25 కేంద్రాలు సేవలు అందిస్తాయని చెప్పారు. దీని వల్ల సామాన్యులు ఉచితంగా డయాలసిస్ సేవలు పొందవచ్చని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని కిడ్నీ రోగులకు ఉపయోగపడతాయని తెలిపారు. సెకండరీ హాస్పిటల్స్?లో వీటిని ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం చర్యలు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న వాటిల్లో రెండు కేంద్రాలను గిరిజన ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించా మన్నారు. త్వరలోనే ఈ రెండు నెలకొల్పుతామని, మిగతా 11 కేంద్రాలు ఏప్రిల్ నాటికి ప్రారంభిస్తామన్నారు.నిధులు మంజూరు ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రొగ్రామ్ క్రింది వీటిని ఏర్పాటు చేయనున్నట్లు సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పటికే నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రస్తుతం ఇవి టెండర్ దశలో ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి, కొండపి, నంద్యాల జిల్లాలోని సున్నిపెంట, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, కడప జిల్లాలోని జమ్మలమడుగు, మైదుకూరు, చిత్తూరు జిల్లాలోని పీలేరు, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట, విజయనగరం జిల్లాలోని ఎస్.కోట, తిరుపతి జిల్లాలోని రైల్వేకొండూరు, తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు, ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులతో స్పందించి ఈ కేంద్రాలను మంజూరు చేసినట్లు చెప్పారు. రూ.11.03 కోట్లు ఖర్చు పెట్టి వీటిని అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కేంద్రంలో రూ.85 లక్షల విలువ చేసే పరికరాలు ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అందుబాటులోకి వచ్చాక కొత్తగా ఇప్పటికే 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

# మన్‌కీ బాత్‌లో అనంత ప్రజల కృషిని అభినందించిన ప్రధానమంత్రి మోదీ



**అనంతపురం** జిల్లాలో జలసంరక్షణపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతపురంలో జలసంరక్షణతో పచ్చదనం పెరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జలాశయాలను శుద్ధిచేశారని చెప్పారు. 10 జలాశయాలను పునరుద్ధరించారని, ఏడు వేలకుపైగా మొక్కలను నాటారని ప్రధాని అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని మోదీ దేశ ప్రజలకు వివరించారు.అనంతపురం జిల్లాలో జలసంరక్షణపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతపురంలో జలసంరక్షణతో పచ్చదనం పెరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జలాశయాలను శుద్ధిచేశారని చెప్పారు. 10 జలాశయాలను పునరుద్ధరించారని, ఏడు వేలకుపైగా మొక్కలను నాటారని ప్రధాని అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని మోదీ దేశ ప్రజలకు వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదివారం (జనవరి 25) 2026 తొలి "మన్ కీ బాత్"లో జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది 2026 తొలి "మన్ కీ బాత్" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అనంతపురం తీవ్ర కరువుతో సతమతమవుతోందని, దాని నేల ఎర్రగా, ఇసుకతో నిండి ఉంది, ఫలితంగా నీటి కొరత ఏర్పడిందని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానికులు నీటి వనరులను శుభ్రం చేయాలని నిర్ణయించుకున్నారు. అధికారుల మద్దతుతో, అనంతపురం నీటి రక్షణ ప్రాజెక్టు ప్రారంభించారు. ఈ ప్రయత్నం 10 కి పైగా నీటి వనరులను పునరుద్ధరించారు. ఇప్పుడు నీరు.. నీటి వనరులను నింపుతోందని ప్రధాని అన్నారు. ఇక జనవరి 26న, మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధాని మోదీ తెలిపారు. మన రాజ్యాంగం ఈ రోజున అమల్లోకి వచ్చింది. జనవరి 26 మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళులర్పించే అవకాశాన్ని అందిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే, జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ముఖ్యమైన పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ అని, ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం, నగరం వారిని అభినందించడానికి స్వీట్లు పంచి అభినందించాలన్నారు. ఇది ఓటు వేయడం గురించి అవగాహన పెంచుతుంది. మీకు 18 ఏళ్లు నిండితే, వెంటనే మీరు ఓటరుగా నమోదు చేసుకోండి అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.నదుల గురించి ప్రస్తావించిన ప్రధాని, ఉత్తరప్రదేశ్?లోని అజంగఢ్ గుండా ప్రవహించే తంసా నదికి ప్రజలు కొత్త జీవం పోయారని ప్రధాని మోదీ అన్నారు. అయోధ్యలో ఉద్భవించి గంగానదిలో కలిసిన ఈ నది ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజల జీవితాలకు కేంద్రంగా ఉండేదన్నారు. కానీ కాలుష్యం దాని నిరంతర ప్రవాహానికి అంతరాయం కలిగించింది.దీని తరువాత, స్థానికులు దానిని పునరుద్ధరించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. నదిని శుభ్రపరిచారు. నీడనిచ్చే, ఫలాలను ఇచ్చే చెట్లను దాని ఒడ్డున నాటారు. స్థానిక ప్రజలు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. అందరి ప్రయత్నాల ఫలంచి, నదిని పునరుద్ధరించారని ప్రధాని ప్రశంసించారు.'భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. స్టార్టప్ ఇండియా ఈ అద్భుతమైన ప్రయాణంలో హీరోలు మన యువ స్నేహితులు. వారి కంఫర్ట్ జోన్ నుండి బయటపడటం ద్వారా వారు చేసిన ఆవిష్కరణలు చరిత్రలో నమోదు అవుతున్నాయి. ా×, స్పేస్, న్యూక్లియర్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ, మీరు ఏమి పేరు పెట్టారో, కొన్ని భారతీయ స్టార్టప్?లు ఆ రంగంలో పనిచేస్తున్నట్లు కనిపిస్తాయని ప్రధాని మోదీ అన్నారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన.. కేబినెట్ హోదా.. జీతం ఎంత..?



**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. అయితే, ఆయన క్యాబినెట్ హోదాకు సంబంధించిన ఎలాంటి జీతం, భత్యాలు,ప్రభుత్వ సదుపాయాలు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నారు. తన 35 ఏళ్ల సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల సొమ్ము తీసుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు.గత ఏడాది డిసెంబరు నెలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును ఆహ్వానించి పావుగంట సేపు మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. తెలుగు ప్రజలకు ప్రివెంటివ్ హెల్త్, యోగా, నాచురోపతి రంగాలలో ఆయన అందించిన అపారమైన సేవలను, అనుభవాన్ని ముఖ్యమంత్రి గుర్తించారు. ప్రజలకు ఆరోగ్యాన్ని మరింతగా అందించాలంటే ఈ విధానాల ఆవశ్యకత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్?తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజును ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు డాక్టర్ రాజు కృతజ్ఞతలు తెలుపుతూ, మొదట తాను ఎప్పుడూ ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే,హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి నచ్చజెప్పారు.ముఖ్యమంత్రి వాదనతో డాక్టర్ రాజు ఒక శరతు విధించారు. తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు,కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని వివరించారు. తన 35 ఏళ్ల జీవితంలో ఎవరి నుంచీ ఒక రూపాయి గానీ, వస్తువు గానీ, బహుమతి గానీ, ప్రయాణ టిక్కెట్లు గానీ తీసుకోలేదని, చివరికి తన తల్లిదండ్రుల ఆస్తిలో ఒక్క సెంటు భూమిని కూడా తీసుకోలేదని ఆయన ముఖ్యమంత్రికి తెలియజేశారు.కష్టపడకుండా సంపాదించిన ఆస్తిని తీసుకోవడం దోషం అనే నియమం తనకు ఉందని,ఈ రోజుకీ తనకు బ్యాంకు అకౌంట్,ఏటీఎం కార్డు, పాన్ కార్డు లేవని స్పష్టం చేశారు.ప్రశాంతంగా, ఆనందంగా జీవించడానికి కొన్ని ప్రిన్సిపల్స్ ను నమ్ముకున్నానని, ప్రభుత్వ సలహాదారుగా ఉండి ప్రజల సొమ్మును తీసుకోవడం అంటే తాను పాపం చేసినట్లేనని, ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చే డబ్బు ప్రజలదేనని డాక్టర్ రాజు వాదించారు. తాను తన సంస్థ నుంచి కూడా జీతం తీసుకోనని, సొంత డబ్బుతోనే ఖర్చులు భరిస్తానని తెలిపారు. తన మనోభావాలను గౌరవిస్తూ తాను చెప్పిన షరతులకు ముఖ్యమంత్రి అంగీకరించారు. ఈ నిర్ణయంతో డాక్టర్ రాజు తన 35 ఏళ్ల కృషికి ప్రభుత్వం తోడవడంతో ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.యోగా, ప్రకృతి వైద్య విధానాలు అనేవి జబ్బులు రాకుండా కాపాడుకోవడానికి, మంచి అలవాట్లు నేర్పడానికి గొప్ప విద్య అని తాను 35 సంవత్సరాల క్రితమే గ్రహించానని, భవిష్యత్తు అంతా దీనిపైనే ఉంటుందని నమ్మినట్లు తెలిపారు. గతంలో ఫార్మసీ చదువుకున్నా, మందుల కంటే ఈ విధానాలే మేలైనవని గ్రహించి ఒంటరిగా కృషి చేశానని, ఇప్పుడు ప్రభుత్వ సహకారంతో మరింత మందికి చేరవేయగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరికీ పిల్లల నుంచి పెద్దల వరకు, పేదల నుండి ధనికుల వరకు-జబ్బులు తగ్గించుకోవడానికి,మందుల వినియోగాన్ని తగ్గించుకోవడానికి, హాస్పిటల్ బిల్లులు తగ్గించు కోవడానికి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని నేర్చుకోవ డానికి, మంచి అలవాట్లు పెంచుకోవడానికి సహాయపడనున్నారు.అంతే కాకుండా, రాష్ట్రంలో నాచురోపతి కాలేజీలు, హాస్పిటల్స్ మరింత పెరగడానికి కృషి చేస్తామని డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు.తన ఈ ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.కాగా మంతెన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగనున్నారు.కేబినెట్‌హోదా కలిగిన వ్యక్తులకు రూ.2 లక్షల వరకూ జీతం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇవి కాకుండా పీఏ, పీఎస్, ఓఎస్, డ్రైవర్ జీతాల కింద రూ.70 వేలు, వెహికల్ అలవెన్సుల కింద రూ.60 వేలు, మొబైల్ ఫోన్ డేటా కనెక్షన్ నిమిత్తం రూ.500, ప్రయాణాల నిమిత్తం ఇంటర్నేషనల్ అయితే బిజినెస్ క్లాస్, దేశీయంగా విమానాలు, రైలులో తిరిగేందుకు అలవెన్సులతో కలిపి రూ.4.50 లక్షల వరకూ ప్రభుత్వం వారికి చెల్లిస్తుంది.

# 25 వేల అడుగుల జాతీయ జెండా



రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పర్యాటక మంత్రి దుర్గేశ్? హాజరయ్యారు.వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్? యునైటెడ్? నెట్?వర్క్? సంస్థ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని వర్సిటీ ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది.

# ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల.. డౌన్‌లోడ్ లింక్ ఇదే




రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికిసంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇక ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు, వృత్తివిద్యా కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు..అమరావతి, జనవరి 25: ఆంధ్రప్రదేశ్? రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్? ఇయర్? పబ్లిక్? పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇక ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు, వృత్తివిద్యా కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతలుగా ఇంటర్? ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు.ఫిబ్రవరి 1 నుంచి మొదలయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. ఈ మేరకు బోర్డ్? ఆఫ్? ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ (BIEAP) హాల్ టికెట్లను శనివారం జనవరి 24 నుంచి అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు (సీనియర్ ఇంటర్) బోర్డు అధికారిక వెబ్?సైట్ bie.ap.gov.in నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 2026 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# ఓడినా నిస్పృహకు గురికాని నాయకుడు వాజ్‌పేయి..: వెంకయ్యనాయుడు



**విజయవాడ, జనవరి 25:** క్యారెక్టర్, క్యాలిబర్, కండక్ట్, కెపాసిటీ ఉన్న ఏకైక నాయకుడు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్?పేయి అని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అభివర్ణించారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలైనా.. నిస్పృహకు గురికాని నాయకుడు వాజ్?పేయి అని గుర్తు చేశారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అటల్ బిహారీ వాజ్?పేయి విగ్రహాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే సిద్ధాంతాన్ని వాజ్?పేయి నమ్మారని వివరించారు. మూడు సార్లు ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి వాజ్?పేయి, అద్వానీ కారణమని చెప్పారు.వాజ్?పేయిని ఆదర్శంగా తీసుకొని అడుగులు వేయాలంటూ మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. అట్టడుగున ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేశారంటూ వాజ్?పేయి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. బడి, గుడి, అమ్మ ఒడిలో మాతృబాషలో మాట్లాడాలని సూచించారు. ఇంగ్లీషు రాకపోతే చదువు రాదనే మాట అబద్ధమన్నారు. వీధి బడిలో చదువుకున్న తాను ఉప రాష్ట్రపతి అయ్యానని.. మాతృభాషలో చదువుకున్న వాళ్లు రాష్ట్రపతి అయ్యారని వివరించారు. ప్రభుత్వంలో పని చేసే వాళ్లు అవినీతికి దూరంగా ఉండాలని హితవు పలికారు. పేదరికాన్ని దేశంలో నిర్మూలించాలని..అప్పుడే దేశాభివృద్ధి చెందుతోం దన్నారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడిన మాటలకు మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బలంగా, ధైర్యంగా ఉన్నప్పుడు సమాధానం అందరికీ చెప్పాల్సిన అవసరం ఏముందని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. శాసన సభ్యులంతా సుజనా చౌదరిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చాలా మంది ఎమ్మెల్యేలకు భిన్నంగా సుజనా చౌదరి ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎలా ఉంటున్నారో.. చూస్తూనే ఉన్నామన్నారు. పార్టీలు బాగుండాలంటే వారి ప్రతినిధులు బాగుండాలని చెప్పారు.చట్టసభల్లో గౌరవంగా మాట్లాడితే బాగుంటుందని తెలిపారు.గత ప్రభుత్వంలో చట్టసభల పట్ల గౌరవం తగ్గిందని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు గౌరవంగా మెలుగుతూ.. పని చేయాలన్నారు. నాయకులకు సరైన మార్గదర్శనం చేయాలంటూ రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. SIR పై అనవసర వివాదం సృష్టిస్తున్నారని వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల సవరణ, మార్పులు, చేర్పులు రాజకీయ పార్టీల కార్యకర్తలు చేయడం లేదని పెదవి విరిచారు. అది మన పని కాదని కార్యకర్తలు వదిలేయడంతో ఆ నిర్ణయాన్ని ఇప్పుడు ఎన్నికల కమిషన్ తీసుకుందన్నారు. మనం ఎంత కాలం బతికామన్నది కాదని.. ఏమి చేశామన్నదే ముఖ్యమన్నారు.తాను రిటైర్ అయ్యానని.. కానీ ఇంకా టైర్డ్ కాలేదంటూ చమత్కరించారు. ఉప రాష్ట్రపతిగా మాత్రమే తాను పదవీ విరమణ చేశాను కానీ పెదవి విరమణ చేయలేదంటూ వెంకయ్య నాయుడు తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.

# నీట్ పీజీ 2026 పరీక్ష తేదీ విడుదల.. పూర్తి షెడ్యూల్ ఇదే

**హైదరాబాద్, జనవరి 25:** దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్? కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్? పీజీ, ఎండీఎస్?-2026 ఎగ్జామినేషన్? షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ పరీక్షలకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్?ను అధికారికంగా విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం నీట్ ఎమ్‌డీఎస్ పరీక్ష మే 2, 2026వ తేదీన జరగనుంది. ఇక ఆగస్టు 30వ తేదీన నీట్? పీజీ 2026 పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఎన్?బీఈఎంఎస్? వెల్లడించింది.ఇక నీట్ పీజీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ పూర్తి చేయవల్సిన కటాఫ్ తేదీలను కూడా ఎన్‌బీఈఎంఎస్ వెల్లడించింది. నీట్ ఎమ్?డీఎస్?కు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్న్‌షిప్ మే 31, 2026వ తేదీలోపు పూర్తి చేయవల్సి ఉంటుంది. ఇక నీట్ పీజీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సెప్టెంబర్ 30, 2026వ తేదీలోపు తమ ఇంటర్న్?షిప్?లను పూర్తి చేయవల్సి ఉంటుంది.


# కిడ్నీ బాధిత కుటుంబాలకు రాష్ట్ర సర్కార్ గుడ్‌న్యూస్.. విస్తరిస్తున్న డయాలసిస్ నెట్ వర్క్..!




కిడ్నీ వ్యాధి అనేది ఒక వ్యక్తి ఎదుర్కొనే ఆరోగ్య సమస్య కాదు.. ఆ కుటుంబం మొత్తాన్ని కుదిపేసే ఆర్థిక సంక్షోభం. డయాలసిస్ కోసం వందల కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ.. ప్రైవేట్ ఆసుపత్రులలో వేల రూపాయలు ఖర్చు చేస్తున్న మధ్యతరగతి, పేద కుటుంబాలకు అది ఒక పెద్ద శిక్షలా మారేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. మారుమూల ప్రాంతంలో నివసించే కిడ్నీ బాధితులకు ఏపీ ప్రభుత్వం కలిగిస్తుంది.కిడ్నీ వ్యాధి అనేది ఒక వ్యక్తి ఎదుర్కొనే ఆరోగ్య సమస్య కాదు.. ఆ కుటుంబం మొత్తాన్ని కుదిపేసే ఆర్థిక సంక్షోభం. డయాలసిస్ కోసం వందల కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ.. ప్రైవేట్ ఆసుపత్రులలో వేల రూపాయలు ఖర్చు చేస్తున్న మధ్యతరగతి, పేద కుటుంబాలకు అది ఒక పెద్ద శిక్షలా మారేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. మారుమూల ప్రాంతంలో నివసించే కిడ్నీ బాధితులకు ఏపీ ప్రభుత్వం కలిగిస్తుంది. రోగి దగ్గరకే రక్త శుద్ధి సేవలు చేరాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకెళుతుంది..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సెకండరీ ప్రభుత్వ ఆసుపత్రులలో కొత్తగా పదమూడు డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంతకు ముందు ప్రకటించిన కేంద్రాలకు అదనంగా మరో ఐదు కేంద్రాలకు తాజాగా అనుమతి ఇవ్వడం విశేషం.. ఇందులో రెండు కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. దీంతో మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రాణాధారం లభించనుంది..ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు క్షేత్రస్థాయి ప్రధానమంత్రి డయాలసిస్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా ఐదు కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. తిరుపతి జిల్లా రైల్వేకోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతాలలో త్వరలోనే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని మంత్రి సత్య కుమార్ వెల్లడించారు.

# వీణవంక మినీ మేడారం జాతర స్వర్ణోత్సవ సంబరాలు

**- మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం**



**వీణవంక, జనవరి 25 :** కరీంనగర్ జిల్లా, వీణవంక గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే మినీ మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈ ఏడాది చారిత్రాత్మక ఘట్టానికి చేరుకుంది. గత 50 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ జాతర, 2026వ సంవత్సరంతో స్వర్ణోత్సవ (50 ఏళ్లు) వసంతంలోకి అడుగుపెడుతోంది. పాడి రామకృష్ణా రెడ్డి మరియు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రెండేళ్లకోసారి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, జాతర స్వర్ణోత్సవ వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. యుప్ టివి మరియు టురిటో వ్యవస్థాపకులు మరియు సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మంత్రిని కలిసి, జాతర విశిష్టతను వివరించి 50వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# కులం నుండి బహిష్కరించినందుకు ఎనిమిది మందిపై కేసు నమోదు



**జమ్మికుంట, జనవరి 25 :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తిని కులం నుండి బహిష్కరించిన ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే, కేశవాపూర్ గ్రామానికి చెందిన బాణాల వెంకటేష్ (50) తల్లి కమలమ్మ ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పట్లో ఆమె పదవ రోజు కార్యక్రమ ఖర్చుల విషయంలో వెంకటేష్?కు, అతని అక్క మనమ్మ భర్త కర్నే రాములు మరియు వారి నలుగురు కుమారులు (వెంకటేష్, రమేష్, భాస్కర్, శ్రీకాంత్) మధ్య గొడవ జరిగింది. అప్పటి నుండి ఇరు వర్గాల మధ్య మాటలు లేవు. కాగా, ఈ నెల 23న తన తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా, బాణాల వెంకటేష్ తన మేనల్లుళ్లను పిలవలేదు. దీనిని మనసులో పెట్టుకున్న రాములు మరియు అతని కుమారులు వెంకటేష్ ఇంటికి వెళ్లి బూతులు తిడుతూ గొడవకు దిగారు. ఈ వివాదంపై కుల పంచాయతీకి రావాలని పెద్దమనుషులు కర్నే గోపాల్, కర్నే నరేందర్, బాణాల లక్ష్మణ్ ఒత్తిడి తెచ్చారు. అయితే తన తప్పు లేదని భావించిన బాణాల వెంకటేష్ పంచాయతీకి వెళ్లడానికి నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన రాములు,అతని కుమారులు మరియు కుల పెద్దమనుషులు కలిసి వెంకటేష్‌ను కులం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, దీనికి సంబంధించిన వీడియోను తీసి సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేసి తన పరువుకు భంగం కలిగించారని బాధితుడు పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హుజురాబాద్ లో 'జనతా ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్' ప్రారంభం



**హుజురాబాద్, జనవరి 25 :** హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని, సూపర్ బజార్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జనతా ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్' ఆదివారం రోజున ఘనంగా ప్రారంభమైంది. ముక్కెర నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశాలను ప్రముఖ వైద్యులు డాక్టర్ జక్కం శివకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రజలకు అత్యాధునిక ఎముకల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వైద్య వృత్తిని దైవ కార్యంగా భావించి, డాక్టర్ శివకుమార్ రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రమాదాలకు గురైన వారికి, ఎముకల వ్యాధులతో బాధపడే సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందిస్తూ, పట్టణంలోనే ఉత్తమ వైద్యశాలగా జనతా హాస్పిటల్ పేరు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, పల్లె ప్రశాంత్, నడిగొట్టి రమేష్, మామునూరి ప్రవీణ్, శ్రీకాంత్, తిరుపతి, నరేష్?తో పాటు పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

**- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్**



**జమ్మికుంట, జనవరి 25 :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతర ప్రదేశాన్ని సందర్శించిన ఆయన, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జాతర ప్రాంగణంలో జేసీబీలు, బ్లేడ్ వాహనాల సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించి, స్థలాన్ని శుభ్రం చేయించామని తెలిపారు. మిగిలి ఉన్న అన్ని పనులను మరో రెండు రోజుల్లోగా పూర్తి చేసి, జాతరకు సర్వం సిద్ధం చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, వచ్చే భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడమే తమ ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్?కుమార్, శానిటరీ ఇన్?స్పెక్టర్ మహేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జై భీం మహాసేవ మానవ హక్కుల పరిరక్షణ సంఘం అంజన్న ఆధ్వర్యంలో మీడియా సమావేశం



**కుత్బుల్లాపూర్, జనవరి 25 :** జై భీం మహాసేవ మానవ హక్కుల పరిరక్షణ సంఘం (జే ఎన్ పి ఎస్) జాతీయ వ్యవ స్థాపకులు. రాజ్యాంగం అంజన్న ఆధ్వర్యంలో జై భీం అంబేద్కర్ కమ్యూనిటి హాల్ బహదూర్ పల్లి లో జరిగిన విలేకరుల సమావేశములో సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారుఈ కార్యక్రమములో రాజ్యాంగం అంజన్న వారు మాట్లాడుతూ 26-01-2026 నాడున తల పెట్టిన భారత రాజ్యాంగ పాఠ్యంశ రథయాత్ర కార్యక్రమము కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరుగుతున్నదని ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు తెలియ జేస్తున్నాను. అదే విధంగా అతిత్వరలో రాజ్యాంగ రథమాత్రా కార్యక్రమము తెలియజేస్తామని తెలుపుతున్నము. అలగే మేము ప్రభుత్వాని ఒకటే అడుగుతున్నాము 6 వ తరగతి నుండి 10వ తరగతి ఆ పైన ఉన్న చదువులలో కూడా భారత రాజ్యాంగం పాఠ్యాంశంగా చేర్చాలి అని గత ప్రభుత్వానికి ఇపుడున్న ప్రభుత్వానికి అనేక రకాలుగా తెలియ చేశాము కానీ భారత రాజ్యాంగాన్ని ఎందుకు అందించలేకపోతు న్నారు. మేము గత 6 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నాం. భారత రాజ్యాంగం పాఠ్యాంశంగా చేర్చనీ పక్షాన ఇకముందు జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని ముక్తా కంఠంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమములో ఎ.ఏస్తేరు రాన్ని , వై ప్రభు ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుడ్డు కిష్ణరావు, దుడ్డు చందు బాలస్వామి యాదక్క బంద్ శ్రీనివాసులు పాల్గోని ప్రెస్ మీన్ జయప్రదం చేసారు. ఇట్లు జై భీం మహాసేవ మానవహక్కుల పరిరక్షణ సంఘం

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

**- కొత్తయశ్వడా స్వాగత తోరణం ఏర్పాటు చేస్తా..**
**- చల్ల హరిశంకర్**







**కరీంనగర్, జనవరి 25, :** కరీంనగర్ లోని 21 డివిజన్లో గల కొత్తయశ్వడలోని హనుమాన్, పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేటర్ అభ్యర్థి చల్ల హరిశంకర్ కు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం చల్ల హరిశంకర్ మాట్లాడుతూ..ఈ వార్డును అభివృద్ధి చేయడం లో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారి కృషి ఎంతో ఉందని ఇప్పుడు నా వంతుగా 21డివిజన్ కార్పొరేటర్ గా గెలిస్తే మరింతఅభివృద్ధి చేస్తానని ఆలయఅభివృద్ధికి,కొత్త యశ్వడా స్వాగత తోరణం ఏర్పాటు చేస్తానని చల్ల హరిశంకర్ అన్నారు. 21 డివిజన్ ప్రజలు ఆశీర్వదించి కార్పొరేటర్ గా అధిక మెజార్టీతో గెలిపిస్తే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటా మని అప్పుడు మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. అనంతరం కొత్తయశ్వడలోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ వాసులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ**
**పలువురి శుభాకాంక్షలు**




**రాజన్న సిరిసిల్ల, జనవరి25,:** ఓటర్ల నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఈ ఆర్ ఓ గా పనిచేసిన సమయంలో ఓటర్ల నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఈఆర్ఓ లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- అన్ని వార్డుల్లో అభ్యర్థుల ను నిలబెట్టండి**
**- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**- కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి**
**- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**





**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 25, :** త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కించుకోవడంతోపాటు ఇల్లెందు, అశ్వరావుపేటలో సైతం వార్డ్ మెంబర్లను మున్సిపల్ చైర్పర్సన్ లను గెల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెంకు తొలిసారిగా జరుగుతున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. లబ్ధిదారులకు ఏ పథకాలు కేంద్ర నుంచి వచ్చాయి అనేది నిశితంగా పరిశీలించాలని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత పదేళ్ల కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో తన వంతు దోపిడీ చేస్తుందన్నారు. గడచిన 12 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ప్రజల సంపదను లూటీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వల్ల తెలంగాణ ఆగమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సంక్షోభంలో సింగరేణి.. సింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షోభంలో పూర్తిగా కూరుకుపోయిందని దీనికి కారణం ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణికి రావాల్సిన దాదాపుగా 51 వేల కోట్ల బకాయిలు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం ఒక పైసా కూడా చెల్లించలేదన్నారు బకాయిలు చెల్లించనందున సింగరేణి నష్టాల్లో నడుస్తుందన్నారు. సింగరేణికి వచ్చిన సొమ్మును ఆ రెండు పార్టీలు ఏటీఎం లాగా వాడుకుంటున్నాయని అసహనం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పోయిందన్నారు. సింగరేణిలో కొత్త మిషనరీ రక్షణకు సంబంధించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని కాంగ్రెస్ బీఆర్ఎస్ లను విమర్శించారు. సింగరేణి అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మీటింగ్ లా...!

**- అనుమతులేలా ఇస్తారు..?**



**కరీంనగర్, జనవరి 25, :** అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయి తే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగు తుంది. ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది. అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు. ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యులపై నమోదు చేయడం జరుగుతుంది. ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

## క్రికెట్ అభిమానులకు క్రేజీ అప్‌డేట్.. నేడు టీ20 మ్యాచ్ టికెట్ల విక్రయం




భారత్, న్యూజిలాండ్(India vs New Zealand) మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన రెండు మ్యాచుల్లో టీమిండియానే విజయం సాధించింది. రెండో మ్యాచ్?లో ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో 208 పరుగుల భారీ టార్గెట్?ను నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే భారత జట్టు ఛేదించింది. ఇవాళ(ఆదివారం) గువాహటి వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి.. సిరీస్?ను కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇది ఇలా ఉంటే.. క్రికెట్ అభిమానులకు ఓ క్రేజీ అప్ డేట్ వచ్చింది. వైజాగ్ వేదికగా జరిగే మ్యాచుకు సంబంధించిన టికెట్ల విక్రయం(×అఙఖు చీవష్ట ఋశ్రీఖఅఙ ళీష్ట ౧20 ాఅఽఎవ్ ఋశ్రీవ) ప్రారంభం కానుంది.విశాఖ పట్నం వేదికగా భారత్?, న్యూజిలాండ్ మధ్య నాలుగో టీ20 మ్యాచ్? జరగనుంది. దీనికి సంబంధించి రెండో దశ టికెట్లను ఇవాళ(ఆదివారం) సాయంత్రం 5 గంటలకు విక్రయించనున్నారు. డిస్ట్రిక్ట్ యాప్? ద్వారా ఆన్?లైన్?లో టికెట్లు కొనుగోలు చేయవచ్చు. కనిష్ఠం ధర రూ.1,200 నుంచి గరిష్ఠంగా రూ.15,000 వరకు వివిధ డినామినేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయి. స్టేడియంలోని మొత్తం 18 స్టాండ్?లతో పాటు కార్పొరేట్? బాక్స్? టికెట్లను కూడా ఈ విడతలో విక్రయించనున్నారు. వైజాగ్ స్టేడియం మొత్తం సామర్థ్యం 27,251. ఇప్పటికే ఈ నెల 23న జరిగిన తొలి దశ విక్రయాల్లో చాలా వరకు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. జనవరి 28న జరిగే నాలుగో మ్యాచ్? ఆడేందుకు భారత్, న్యూజిలాండ్? జట్లు ఈ నెల 26న విశాఖ చేరుకోనున్నాయి. 27న ఇరు జట్లు ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో(Vizag 2026 cricket match) ప్రాక్టీస్? చేయనున్నాయి. 28వ తేదీ రాత్రి 7 గంటలకు మ్యాచ్? ప్రారంభం కానుంది.

## ఓటమి దిశగా హైదరాబాద్



**హైదరాబాద్:** ముంబైతో రంజీ మ్యాచ్?లో హైదరాబాద్? ఓటమి దిశగా పయనిస్తోంది. ముంబై తొలి ఇన్నింగ్స్? స్కోరు 560 పరుగులకు జవాబుగా..ఓవర్?నైట్? స్కోరు 138/2తో శనివారం తొలి ఇన్నింగ్స్? కొనసాగించిన హైదరాబాద్ 267 రన్స్?కు ఆలౌటైంది. దాంతో ఫాలోఆన్?లో పడిన హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్?లో మూడోరోజు ఆఖరికి 166/7 స్కోరుతో కష్టాల్లో పడింది. ముంబై తొలి ఇన్నింగ్స్ స్కోరుకు 127 రన్స్? దూరంలో ఉన్న హైదరాబాద్‌కు చేతిలో 3 వికెట్లే ఉన్నాయి.

## వామ్మో.. పసిడి ధరలు.. మరీ ఇంతలా పెరిగాయేంటి!




బంగారం, వెండి ధరలు రోజుకో కొత్త రికార్డును సృష్టిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బలహీనపడుతున్న రూపాయి విలువ, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు వెరసి ధరలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్?లో శనివారం పసిడి, వెండి ధరలు మరోసారి భగ్గుమన్నాయి. మేలిమి బంగారం ధర రూ.3 వేల మేర, కిలో వెండి ధర రూ.5 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం, హైదరాబాద్?లో ఆదివారం ఉదయం 6.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,60,260గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.1,46,900కు ఎగబాకింది. విజయవాడ, వైజాగ్ నగరాల్లో కూడా ఇదే రేటు ఉంది ఇక కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3,65,000 వద్ద తచ్చాడుతోంది. వైజాగ్, విజయవాడల్లో దాదాపు ఇదే రేటు కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీల్లో కిలో వెండి ధర అత్యల్పంగా రూ.3,35,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్?లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర రూ.4982 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయని కూడా మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## రూ.18 వేల ఇన్వెస్ట్‌మెంట్‌తో రూ.2.5 కోట్ల లాభం..!

స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడని వారికి మరో ఫీచర్ మ్యూచువల్ ఫండ్. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ప్రస్తుతం చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితిలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా నెలకు రూ.లక్ష ఆదాయం ఎలా పొందాలో వివరంగా చూద్దాం.మ్యూచువల్ ఫండ్ పథకాలు ఎలా పని చేస్తాయి ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్?లో పెట్టుబడి పెడితే ఆ కంపెనీలు అతను పెట్టుబడి పెట్టిన డబ్బును మరికొన్ని కంపెనీలలో పెట్టుబడి పెడతాయి. అలా పెట్టుబడి పెట్టడం ద్వారా వచ్చే లాభం మ్యూచువల్ ఫండ్ సంపాదించే లాభం. SIP ద్వారా మ్యూచువల్ ఫండ్ పథకాలలో ప్రతి నెలా కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం చాలా మందికి మంచి పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. దీని ప్రకారం.. ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెడితే, నిర్దిష్ట సంవత్సరాల తర్వాత అతనికి మంచి మొత్తంలో లాభం లభిస్తుంది.మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు అద్భుతమైన రాబడిని ఇస్తాయని చాలా మందికి తెలిసినప్పటికీ, వాటిలో ఎలా పెట్టుబడి పెట్టాలో చాలామందికి తెలియదు. ఈ పరిస్థితిలో మీరు సరళమైన పద్ధతిని ఉపయోగించి పెట్టుబడి పెడితే, మీరు నెలకు రూ. లక్ష ఆదాయం సంపాదించవచ్చని CA నితిన్ కౌశిక్ తన శ పేజీలో పోస్ట్ చేశారు.అంటే మీరు నెలకు రూ. 18,000 ాఞూ పద్ధతిలో పెట్టుబడి పెట్టాలి. దీనిని ప్రతి సంవత్సరం 6 శాతం చొప్పున పెంచాలి. అంటే మీరు పెట్టుబడి పెట్టే మొత్తాన్ని ప్రతి సంవత్సరం 6 శాతం పెంచాలి. ఈ విధంగా మీరు వరుసగా 20 సంవత్సరాలు ఈ పద్ధతిని అనుసరించాలి. అప్పుడు, 20 సంవత్సరాల చివరి నాటికి, మీరు 2.5 కోట్ల వరకు నిధిని సృష్టించుకుంటారు. ఇందులో మీరు రూ.80 లక్షలు మాత్రమే పెట్టుబడి పెడతారు. ఈ విధంగా 20 సంవత్సరాలు క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టినందుకు ప్రతిఫలం లభిస్తుంది. మీరు ఆ కార్పస్ నుండి సంవత్సరానికి 5% ఉపసంహరించుకుంటే మీరు చాలా సంవత్సరాల పాటు రూ. 80,000- రూ. 1 లక్ష వరకు సులభంగా సంపాదించవచ్చని కౌశిక్ పేర్కొన్నాడు.

## పన్నుల తగ్గింపుపైనే ఆశలు..!

కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. ఇందుకు మరికొద్ది రోజులే సమయం ఉంది. ఆదివారమైనా సరే..ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? సిద్ధమయ్యారు. దీంతో ఎప్పటిలానే వచ్చే కేంద్ర బడ్జెట్?పైనా మదుపరులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలు ఏంటో తెలుసుకుందాం.కేంద్ర బడ్జెట్ అంటే అందరికీ కోటి ఆశలు. అందులోనూ క్యాపిటల్ మార్కెట్ మదుపరుల ఆశల గురించైతే ఇక చెప్పాల్సిన పనే లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తలతో సెన్సెక్స్?, నిఫ్టీ ఇప్పటికే 'బేర్?' పట్టులోకి జారుకున్నాయి. డిఫెన్సివ్? షేర్లుగా ముద్ర పడిన కంపెనీల షేర్లూ ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే కేంద్ర బడ్జెట్? (2026-27)పై మదుపరుల అంచనాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ద్రవ్య స్థిరీకరణ ద్రవ్య స్థిరీకరణ ఎంత బలంగా ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ, క్యాపిటల్ మార్కెట్లకు అంత మంచిది.

## ఐసీసీ చురకలు.. టీ20 ప్రపంచ కప్‌నకు జట్టును ప్రకటించిన పాకిస్తాన్

ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచ కప్ 2026 సమరం ప్రారంభం కానుంది.దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీ(T20 World Cup) కోసం పాకిస్తాన్ తమ జట్టును ప్రకటించింది. అయితే బంగ్లాదేశ్‌ను ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో.. పాక్ కూడా అదే బాటలో నడుస్తుందని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్?కు మద్దతు ఇచ్చిన పాక్?పై ఐసీసీ(ICC) తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడంతో పీసీబీ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ టోర్నీ కోసం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పీసీబీ(PCB) జట్టును ప్రకటించింది. బాబర్ ఆజం, షాహిన్ అఫ్రిదీలు తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా.. హారిస్ రౌఫ్?పై వేటు పడింది.బంగ్లాను టీ20




ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో ఆ దేశానికి బాసటగా పాక్ కూడా టోర్నీ నుంచి వైదొలుగుతుందా అన్న చర్చ మొదలైంది. దీనిపై పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ స్పందించాడు. 'ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే పీసీబీ నడుచుకుంటుంది. మా ప్రభుత్వం వద్దంటే వాళ్లు ఇంకో జట్టును ఆహ్వానించవచ్చు' అని నఖ్వీ అన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలను ఐసీసీ సీరియస్?గా తీసుకుంది. ఒకవేళ పాకిస్తాన్ కూడా టీ20 ప్రపంచకప్? నుంచి వైదొలిగితే ఆ దేశ క్రికెట్‌పై తీవ్ర ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది.పాక్ జట్టు ఇదే..సల్మాన్ అలీ అఘా, అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీం అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్, మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మిర్జా, నసీం షా, ఫర్హాన్, సయం ఆయుబ్, షాదాబ్ ఖాన్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిక్

## నో ఎన్‌ఓసీ -- నో సిరీస్.. పాకిస్థాన్‌ను ఏకాకిని చేసేందుకు ఐసీసీ మాస్టర్ ప్లాన్

నఖ్వీ చేసిన ఈ వ్యాఖ్యలపై ఐసీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, ఒకవేళ పాకిస్థాన్ గనుక వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే ఆ దేశంపై ఎన్నడూ లేని విధంగా కఠిన ఆంక్షలు విధించేందుకు ఐసీసీ సిద్ధమైంది. అవే గనుక అమలులోకి వస్తే పాకిస్థాన్ క్రికెట్ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఐసీసీ విధించాలనుకుంటున్న ప్రధాన ఆంక్షలు ఇవేద్వైపాక్షిక సిరీస్?ల రద్దు: ఇతర దేశాలతో పాకిస్థాన్ ఆడే సిరీస్?లను పూర్తిగా నిలిపివేయడం.ఆసియా కప్ నుంచి బహిష్కరణ: ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి పాక్?ను తొలగించడం.పీఎస్?ఎల్?కు చెక్: పాకిస్థాన్ సూపర్ లీగ్?లో ఆడే విదేశీ ఆటగాళ్లకు వారి వారి క్రికెట్ బోర్డుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రాకుండా చూడటం. దీనివల్ల పీఎస్?ఎల్ క్రేజ్ పూర్తిగా తగ్గిపోతుంది.ఆర్థిక ఆంక్షలు: ఐసీసీ నుంచి పాకిస్థాన్?కు అందే నిధులను నిలిపివేయడం.మొహ్సిన్ నఖ్వీ ఈ




విషయంలో తన పట్టు వీడటం లేదు. బంగ్లాదేశ్ ఒక పూర్తి స్థాయి ఐసీసీ సభ్య దేశమని, పాకిస్థాన్, భారత్ జట్లకు గతంలో హైబ్రిడ్ మోడల్ వర్తింపజేసినప్పుడు, బంగ్లాదేశ్?కు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. అయితే ఐసీసీ మాత్రం భద్రతా కారణాలపై స్వతంత్ర సంస్థలు ఇచ్చిన నివేదికల ప్రకారం భారత్?లో ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చాక పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే ఆ దేశ క్రికెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఒకవేళ మొండిగా ముందుకెళ్తే మాత్రం పాకిస్థాన్ క్రికెట్ కోలుకోలేని దెబ్బ తినడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 వేదిక వివాదం ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. భారత్?లో ఆడటానికి నిరాకరించి టోర్నీ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పాకిస్థాన్?కు.. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఒకవేళ పాకిస్థాన్ కూడా వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే, ఆ దేశాన్ని క్రికెట్ ప్రపంచం నుంచి పూర్తిగా ఏకాకిని చేస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు తెలుస్తోంది

## ఒకే కార్డులోనే డెబిట్, క్రెడిట్ కార్డు సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు రిలీఫ్.. ఇండియాలో లాంచ్..!

ప్రస్తుతం డెబిట్, క్రెడిట్ కార్డుకు రెండు వేర్వేరు కార్డులు ఉన్నాయి. డెబిట్ కార్డు సేవలు వినియోగించుకోవాలంటే ఏటీఎం కార్డు సవరేటుగా ఉంటుంది. ఇక క్రెడిట్ కార్డు కోసం మరో ప్రత్యేక కార్డు ఉంటుంది. అయితే త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది.ఇప్పటివరకు క్రెడిట్ కార్డ్ అంటే ప్రత్యేక కార్డు ఉండేది. ఇక డెబిట్ కార్డ్?కు ప్రత్యేక కార్డ్ ఉండేది. కానీ త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది. ఈ మేరకు క్రెడిట్, డెబిట్ కార్డులు జారీ చేసే సంస్థల్లో ఒక్కటైన వీసా ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటివరకు ప్రతీ దానికి ప్రత్యేక కార్డులు ఉండటం వల్ల బ్యాంక్ కస్టమర్లకు మెయింటైన్ చేయడం కష్టమవుతుంది. పర్సు మొత్తం కార్డులతో నిండిపోతుంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పనుంది. క్రెడిట్, డెబిట్ కార్డు ఉపయోగానికి క్రెడిట్ కమ్ డెబిట్ కార్డులను తీసుకురానున్నట్లు కార్డుల జారీ నెట్?వర్క్ సంస్థ వీసా వెల్లడించింది. ఇప్పటికే జపాన్?లో తీసుకురాగా.. త్వరలో భారత్?లోనూ ఈ కార్డులను జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.ఒకే కార్డు రెండింటికి.. కొంతమంది నాలుగైదు బ్యాంక్ అకౌంట్లు కలిగి ఉంటున్నారు.



దీని వల్ల నాలుగైదు డెబిట్ కార్డులు ఉంటున్నాయి. అలాగే నాలుగైదు క్రెడిట్ కార్డులను కూడా వినియోగిస్తున్నారు. దీని వల్ల అన్ని కార్డులను పర్సులో క్యారీ చేయడం కష్టమవుతుంది. దీనిని చెక్ పెట్టేందుకు వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ పేరుతో ఒకే కార్డులో రెండు సేవలు ఉపయోగించుకేలా కొత్త పద్దతిని తీసుకొస్తుంది. ఈ కార్డు ద్వారా చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు, పెద్ద మొత్తాలకు క్రెడిట్ కార్డు ఉపయోగించుకునే బ్యాంకుల యాప్స్?లో సెట్టింగ్స్ పెట్టుకోవచ్చు. అలాగే ఈ కార్డును ఫారెక్స్, ప్రీపెయిడ్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. వేర్వేరు అవసరాలకు ప్రత్యేక కార్డులు వాడాల్సిన అసవరం లేకుండా ఒకే కార్డు విధానాన్ని తీసుకొచ్చినట్లు వీసా సంస్థ పేర్కొంది.త్వరలో ఇండియాలో లాంచ్ ఇప్పటికే జపాన్?లో 50 లక్షల మంది ఈ కార్డులను వాడుతుండగా.. వియాత్నంలోనూ ఇలాంటి కార్డులను వీసా ప్రవేశపెట్టింది. త్వరలో భారత్?లో కూడా ఈ కార్డులను మనం చూడవచ్చన్నమాట. ఇప్పటికే ఆర్బీఐ అనుమతి కోసం వీసా సంస్థ దరఖాస్తు చేసుకుంది. ఆర్బీఐ, ఇతర నియంత్రణ సంస్థల నుంచి అనుమతి వచ్చాక వీటిని ఇండియాలో అధికారికంగా లాంచ్ చేయనుందని తెలుస్తోంది. ఇండియాలోని బ్యాంకులతో భాగ్యస్వామ్యంతో ఈ కార్డులను తీసుకురానుంది. ఇప్పటికే దేశంలోని ప్రైవేట్ బ్యాంక్ అయిన ఇండస్ ఇండ్ ఇలాంటి కార్డులను తీసుకొచ్చింది. ఒకే కార్డుపై ముందువైపు ఒక చిప్, వెనుకవైపు మరో చిప్ ఉంటుంది. ఇరువైపులా రెండు వేర్వేరు నెంబర్లు ఉంటాయి. ఇది ఒకవైపు డెబిట్.. మరోవైపు క్రెడిట్ కార్డులా పనిచేస్తుంది వీసా కొత్తగా తీసుకొస్తున్న కార్డుల తో త్వరలో అన్ని బ్యాంకుల్లో మనం ఇలాంటి కార్డులను చూడవచ్చు.

## ఇస్రోలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల.. నెలకు రూ.2 లక్షల జీతం

అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్? ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది..బెంగుళూరు కేంద్రంగా పని చేస్తున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో).. అహ్మదాబాద్?లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 23వ తేదీ నుంచి ఆన్?లైన్? విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.ఇతర వివరాలు ఈ కింద చెక్? చేసుకోవచ్చు.




.ఇస్రోలో సైంటిస్ట్?/ఇంజినీర్? (ఎస్?డీ/ఎస్?సీ) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్?డీ లేదా ఎంఈ లేదా ఎంటెక్? లేదా ఎంఎస్సీ లేదా బీఈ/బీటెక్? లేదా బీఎస్సీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్?లో సూచించిన విధంగా సంబంధిత పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2026 ఫిబ్రవరి 12వ తేదీ నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్?లైన్? విధానంలో ఫిబ్రవరి 12, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. రాత పరీక్ష లేదా స్కిల్? టెస్ట్?, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.56,100 నుంచి రూ.2,08,700 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు ఈ కింది నోటిఫికేషన్?లో చెక్? చేసుకోండి.

## వివాహం తర్వాత ఆధార్ కార్డులో భర్త పేరును ఎలా జోడించాలి?



ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే మహిళకు పెళ్లి అయిన తర్వాత అత్తారింటికి వెళ్లాక ఆధార్?లో తండ్రి పేరు స్థానంలో భర్త పేరు చేర్చడం చాలా ముఖ్యం. మరి ఈ పేరులో ఎలా యాడ్? చేయాలో తెలుసుకుందాం..ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. ఇది కొన్ని ప్రభుత్వ సంబంధిత ప్రయోజనాల కోసం అవసరం. మీరు ఇటీవల వివాహం చేసుకుని మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చాలనుకుంటే సులభంగానే ఉంటుంది. ఇది బ్యాంక్ ఖాతా అప్?డేట్?లు, పాస్?పోర్ట్, రేషన్ కార్డ్, బీమా లేదా ఉమ్మడి ఖాతాల వంటి ప్రయోజనాల కోసం ధృవీకరణను సులభతరం చేస్తుంది.మీ ఆధార్ కార్డులో మీ భర్త పేరును జోడించడానికి వివాహ ధృవీకరణ పత్రం అత్యంత ముఖ్యమైన పత్రం. అదనంగా భార్య, మీ భర్త ఇద్దరి ఆధార్ కార్డులు అవసరం. ఎంచుకున్న ID కార్డులు కూడా అవసరం కావచ్చు. మీ ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్ యాక్టివ్?గా ఉండాలి. మీరు UIDAI వెబ్‌సైట్‌లో చెల్లుబాటు అయ్యే, ప్రభుత్వం ఆమోదించిన పత్రాల జాబితాను చూడవచ్చు.మీ దగ్గర అవసరమైన అన్ని పత్రాలు ఉంటే మీరు UIDAI వెబ్‌సైట్‌లో అపాయింట్?మెంట్ బుక్ చేసుకోవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక UIDAI వెబ్?సైట్?ను సందర్శించండి. ఇక్కడ మీరు బుక్ యాన్ అపాయింట్?మెంట్ ఆప్షన్?ను ఎంచుకుని, సమీపంలోని సపోర్ట్ సెంటర్, టైమ్ స్లాట్?ను ఎంచుకోండి. ఇప్పుడు ఇక్కడ మీరు అవసరమైన సమాచారాన్ని పూరించడం, అపాయింట్?మెంట్?ను నిర్ధారించడం వంటి కొన్ని సమాచారాన్ని పూరించమని అడుగుతారు. ఆ తర్వాత నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి చేరుకుని మిగిలిన ప్రక్రియను పూర్తి చేయండి.మీరు ఆన్?లైన్ అపాయింట్?మెంట్ తీసుకోకూడదనుకుంటే, మీరు నేరుగా ఆధార్ అప్?డేట్ లేదా కరెక్షన్ ఫారమ్?ను పూరించవచ్చు. కేర్ ఆఫ్ (C/O) విభాగంలో మీ భర్త పేరును జోడించే ఎంపికను ఎంచుకోండి. అవసరమైన పత్రాలను జత చేసి బయోమెట్రిక్ ధృవీకరణ తర్వాత ఆధార్ సేవా కేంద్రానికి సమర్పించండి. మీరు ఇక్కడి నుండి అప్?డేట్ స్లిప్?ను పొందుతారు.మీ ఆధార్ కార్డులో ఈ మార్పు చేయడానికి రూ.50 రుసుము చెల్లించాలి. దానిని మీరు ఆధార్ సేవా కేంద్రంలో చెల్లించాలి. మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చడం తప్పనిసరి కాదు. కానీ చాలా సందర్భాలలో ఇది సౌకర్యవంతంగా ఉంటుంది. ఆధార్ కార్డు అప్?డేట్? చేయడానికి 7 నుండి 15 రోజులు పట్టవచ్చు. మీరు UIDAI వెబ్?సైట్?లోని అప్?డేట్? స్టేటస్?తో తనిఖీ చేయవచ్చు.

## ప్రియాంక 'ద బ్లఫ్' ట్రైలర్ చూశారా మహేష్ బాబు





గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటిస్తున్న హాలివుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ద బ్లఫ్' ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ ట్రైలర్‌పై టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్పందించిన తీరు ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది.మహేష్ బాబు ప్రశంసలు.. మురిసిపోయిన ప్రియాంక చోప్రాఎస్ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' మహేష్ బాబు, ప్రియాంక చోప్రా కలిసి నటించబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరుగుతోంది. తాజాగా ప్రియాంక నటిస్తున్న హాలీవుడ్ సినిమా 'ద బ్లఫ్' ట్రైలర్‌ను చూసిన మహేష్ బాబు, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రత్యేకంగా పోస్ట్ చేశారు.మహేష్ బాబు తన పోస్ట్‌లో ఇలా రాసుకొచ్చారు. "ట్రైలర్ చాలా బాగుంది. ప్రియాంక చోప్రా మరోసారి చాలా పవర్‌ఫుల్, స్ట్రాంగ్ రోల్‌లో కనిపిస్తోంది. ఫిబ్రవరి 25న విడుదల కాబోతున్న 'ద బ్లఫ్' టీమ్ మొత్తానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు." అంటూ మహేష్ బాబు ప్రశంలు కురిపించారు. మహేష్ బాబు తనను అచంచలమైన, అద్భుతమైన నటిగా అభివర్ణించడంపై ప్రియాంక చోప్రా ఫిదా అయిపోయింది. వెంటనే ఆయన పోస్ట్‌కు రిప్లై ఇస్తూ.. "థాంక్యూ దోస్త్" అంటూ రెడ్ హార్ట్, నమస్కారం చేస్తున్న ఎమోజీలను జత చేసింది.'ద బ్లఫ్' విశేషాలుఈ సినిమాలో ప్రియాంక చోప్రా 'బ్లడీ మేరీ' అనే మాజీ సముద్రపు దొంగ పాత్రలో కనిపిస్తోంది. తన గతాన్ని వదిలేసి ప్రశాంతంగా బ్రతకాలనుకునే ఆమెకు ఎదురైన సవాళ్లే ఈ సినిమా కథ. ఈ చిత్రం ఫిబ్రవరి 25న అమెజాన్ ప్రైమ్ వీడియోలో నేరుగా విడుదల కానుంది.'వారణాసి'లో మహేష్-ప్రియాంక జోడీ రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న అడ్వెంచర్ డ్రామా 'వారణాసి' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో మహేష్, ప్రియాంకలతో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ (పసుపు రంగు చీరలో తుపాకీ పట్టుకున్న స్టిల్) వైరల్ అయ్యింది. కొన్నేళ్ల తర్వాత ప్రియాంక చోప్రా నేరుగా ఓ భారతీయ చిత్రంలో, అది కూడా మహేష్ బాబు సరసన నటిస్తుండటంతో ఎదురుచూస్తున్నారు.

## బన్నీ, సందీప్ రెడ్డి వంగా మూవీ ఫిక్స్..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో క్రేజ్ సంపాదించారు. ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ అట్లీతో ఓ మూవీ చేస్తున్నారు బన్నీ. ఇటీవల కోలీవుడ్ కు చెందిన మరో స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తోనూ ఓ మూవీ చేయనున్నారు అల్లు అర్జున్. ఇందుకు సంబంధించిన గ్లింప్స్ ఇటీవల విడుదలైంది. అయితే ఇప్పుడు మరో వార్త కూడా నెట్టింట వైరల్ అవుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో బన్నీ ఓ మూవీ చేయనున్నట్లు సమాచారం అందుతోంది. తాజాగా ఈ క్రేజీ కాంబో కన్ఫామ్ అయినట్టు సమాచారం.ఐకాన్ స్టార్ అల్లు అర్జున వరుసగా భారీ మూవీస్ తో దూసుకెళ్తున్నారు. ఇటీవల అల్లు అర్జున్- తమిళ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబోలో ఓ సినిమా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. ఈ కాంబోలో సినిమాను కన్ఫార్మ్ చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీస్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ స్పెషల్ వీడియో గ్లింప్స్‌ను మేకర్స్‌సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఈ ఏడాదే ఈ ప్రాజెక్ట్‌పట్టాలెక్కనుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్‌సంగీతం అందించనున్నారు.అయితే ప్రస్తుతం మరో క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. అల్లు అర్జున్- సందీప్ రెడ్డి వంగా కాంబో ఓకే అయినట్లు సమాచారం. ఈ విషయాన్ని ప్రొడ్యూసర్ భూషణ్ కుమార్ కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన పూర్తి వివరాలు బయటకు రానున్నాయి. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 5 న విడుదలకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ మూవీలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ప్రభాస్ కనిపించనున్నట్లు సమాచారం.
ఇక సందీప్ రెడ్డి వంగా సినిమాలు చూస్తే.. అని చెప్పొచ్చు.

## హృతిక్‌కు ఏమైంది
## అభిమానుల్లో మొదలైన టెన్షన్




బాలీవుడ్ సూపర్ స్టార్, అద్భుతమైన డాన్స్ 'గ్రీక్ గాడ్'గా పేరొందిన హృతిక్ రోషన్ ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. తాజాగా ముంబయిలో జరిగిన దర్శకుడు గోల్డీ బెహల్ పుట్టినరోజు వేడుకలకు హృతిక్ హాజరయ్యారు. అయితే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ ఆయన 'ఎల్బో క్రచస్' (ముంజేతి సపోర్ట్ స్టిక్స్) సాయంతో నడుస్తూ కనిపించారు. ఇందుకు సంబం ధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, 'హృతిక్‌కు ఏమైంది మళ్లీ పాత గాయం తిరగబెట్టిందా' అంటూ నెటిజన్లు ఆరా తీస్తున్నారు. వేడుకలో చిరునవ్వుతోనే ఉన్నప్పటికీ, ఆయన నడవడానికి ఇబ్బంది పడటం అభిమానుల మనసును కలచివేస్తోంది.వాస్తవానికి హృతిక్ రోషన్ ఇలా కర్ర సాయంతో కనిపించడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది ఫిబ్రవరిలోనూ ఆయన క్రచస్ వాడుతూ కనిపించినప్పుడు స్వయంగా సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. కాలి కండరాలకు తీవ్రమైన గాయం కావడం వల్లే తాను సపోర్ట్ తీసుకుంటున్నానని అప్ప ట్లో వెల్లడించారు. తాజా విజువల్స్ చూస్తుంటే, ఆయన మళ్లీ అదే తరహా కండరాల సమస్యతోనో లేదా ఏదైనా కొత్త స్పెయిన్‌తోనో బాధపడుతున్నట్లు స్పష్టమవుతోంది. అయితే ఈసారి ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆందోళన మరింత ముదిరింది. కొందరు అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలంటూ 'గెట్ వెల్ సూన్' సందేశాలతో సోషల్ మీడియాను నింపేస్తున్నారు.వృత్తిపరంగా స్టేజ్‌లో ఉన్నారు.

## నిర్మాతకు అండగా నిలిచిన రాజాసాబ్..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాజాసాబ్ నిరాశపరిచిన విషయం తెలిసిందే. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మించింది. ఈ సంస్థ ఇటీవల కాలంలో రిలీజ్ చేసిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో భారీగా నష్టాలు వచ్చాయి. దీంతో రాజాసాబ్ హిట్ అయితే.. భారీగా లాభాలు వస్తే.. నష్టాల నంచి బయటపడచ్చు అనుకున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వప్రసాద్. కానీ.. రాజాసాబ్ ఫ్లాప్ అయ్యింది. నిర్మాతకు నష్టాలను మిగిల్చింది. దీంతో నిర్మాతకు అండగా.. ఆపద్బాంధవుడుగా నిలిచాడట ప్రభాస్. ఇంతకీ.. నిర్మాత కోసం రాజాసాబ్ ఏం చేయనున్నాడు..ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మూవీ రైట్స్ ను విశ్వప్రసాద్ తీసుకున్నారు. ఆ సినిమా నష్టాలు మిగల్చడంతో.. సినిమా చేస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారమే.. రాజాసాబ్ చేశారు. అయితే.. రాజాసాబ్ మూవీ కూడా ఇప్పుడు నిర్మాతకు నష్టాలు తీసుకువచ్చింది. ఇప్పుడు కూడా నిర్మాతకు అండగా నిలిచాడట ప్రభాస్. రాజాసాబ్ ఫ్లాప్ అవ్వడంతో.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో సినిమా చేస్తానని మాట ఇచ్చాడట ప్రభాస్. అంతే కాకుండా.. స్పిరిట్ మూవీ రైట్స్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఇచ్చేలా చూస్తానని మాట ఇచ్చారట. నిజంగా ఇంతలా ప్రభాస్ నిర్మాతకు అండగా నిలవడం గొప్ప విషయం.అయితే.. ప్రభాస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో మరో సినిమా చేస్తానని వార్త బయటకు వచ్చినప్పటి నుంచి ఎప్పుడు చేస్తాడు అనేది ఆసక్తిగా మారింది. మేటర్ ఏంటంటే.. ప్రస్తుతం ప్రభాస్ స్పిరిట్, ఫౌజీ సినిమాల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాల తర్వాత కల్కి 2, సలార్ 2 చేయాలి. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న స్పిరిట్, ఫౌజీ ఎప్పుడు కంప్లీట్ అవుతాయో క్లారిటీ లేదు. కల్కి 2, సలార్ 2 ఎప్పుడు పట్టాలెక్కుతాయో తెలియాల్సివుంది. అలాగే ప్రశాంత్ వర్మతో కూడా సినిమా చేస్తానని మాట ఇచ్చాడు. ఇన్ని ప్రాజెక్టులు కంప్లీట్ అయిన తర్వాత అంటే.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ చాలా కాలం వెయిట్ చేయకతప్పదు.

## అతన్ని ప్రేమించా కానీ అమ్మాయిల పిచ్చోడని వదిలేశా స్టార్ బ్యూటీ



ప్రియా భవాని శంకర్ తమిళ సినీ పరిశ్రమలో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మొదట న్యూస్ రీడర్‌గా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత 2014లో సీరియల్స్ ద్వారా టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టింది. 2017లో "మేయా దమాన్" అనే తమిళ సినిమా ద్వారా నటిగా కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది.అలానే తెలుగులోనూ "కళ్యాణం కమనీయం" మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత గోపీచంద్ తో 'భీమా', సత్యదేవ్ సరసన 'జీబ్రా' సినిమాల్లో మెప్పించింది. అలానే డబ్బింగ్ సినిమాలు ఇండియన్ 2, డిమోంటీ కాలనీ 2, బ్లాక్ తో కూడా మంచి గుర్తింపు సంపాదించింది. వీటితో పాటు నాగ చైతన్య సరసన "ధూత" వెబ్ సిరీస్‌లో నటించింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ.. తన టాక్సిక్ రిలేషన్ షిప్ గురించి బయటపెట్టింది. తన మాజీ ప్రియుడి గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి.ప్రియా భవానీ శంకర్ మాట్లాడుతూ..కాలేజీలో ఒక వ్యక్తితో ప్రేమలో ఉన్నానని తెలిపింది.
కానీ అతడు చాలా మంది అమ్మాయిలతో డేటింగ్ చేశాడని.. విధేయత లేని రిలేషన్ షిప్ లో ఎక్కువకాలం ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా టైటిల్ ఇదే.. గూస్ బంప్స్ గ్యారంటీ..




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. హిట్- ఫ్లాఫ్ టాక్ తో సంబ ఓధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. గతేడాది కింగ్డమ్ మూవీతో వచ్చినా ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజ యం సాధించలేకపోయింది. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోంది.అయితే తాజాగా ఈ మూవీకి సంబ ఓధించిన టైటిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాకు 'రణబలి' అనే శక్తివంతమైన టైటిల్ ను పెట్టినట్లు సమాచారం. దీనిపై జనవరి 26 న క్లారిటీ రానుంది. ఎందుకంటే జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఇదివరకే ప్రకటించింది. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రం ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. మూవీ టైటిల్ 'రణబలి' అని వస్తున్న వార్తల నేపథ్యంలో చిత్రంపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.భారత్ కు స్వాతంత్ర్యం రాకముందు రాయలసీమ ప్రాంతంలో పరిస్థితులు, కరవు, వలసలు, జానపద కథలు, తిరుగుబాటు భావాలు లాంటి పలు అంశాల మేళవింపుతో ఈ కథను దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఒక వీరయోధుడి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. దీనిపై మరికొన్ని గంటల్లో స్పష్టత రానుంది.
కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిఇక ఈ మూవీతో పాటు రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు విజయ్ దేవరకొండ. అదే 'రౌడీ జనార్దన'.. ఇటీవల ఈ మూవీకి సంబంధించి టైటిల్ గ్లింప్స్‌రిలీజ్ అయింది. గ్లింప్స్ చూస్తే విజయ్ ఇప్పటివరకు టచ్ చేయని జానర్ లో ఇది తెరకెక్కుతుందని అర్థమవుతోంది. 'కొమ్ములు తిరిగిన రాక్షసులు, రక్తానికి మరిగిన రౌడీలు' అనే డైలాగులు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.
రాయలసీమలోని కలింగపట్నం అనే విలేజ్ బ్యాక్?డ్రాప్ లో ఈ సినిమా సాగనున్నట్లు స్పష్టం అవుతోంది.

## టాలీవుడ్ టాప్ రీజినల్ గ్రాసర్స్ లో 'మన శంకరవరప్రసాద్ గారు'



టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఇప్పుడు ఒక కొత్త రికార్డు నమోదైనట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ రోజుల్లో.. కేవలం రీజినల్ మార్కెట్ (హిందీలో రిలీజ్ కాకుండా) మీదనే ఫోకస్ పెట్టి భారీ వసూళ్లు రాబట్టడం ఒక సవాల్. అలాంటి ఛాలెంజ్ లో మెగాస్టార్ చిరంజీవి తన లేటెస్ట్ మూవీ 'మన శంకరవరప్రసాద్ గారు' తో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశారు. కేవలం తెలుగు వెర్షన్ తోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం అంటే మెగాస్టార్ క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.గత కొన్నేళ్లుగా రీజినల్ పరంగా అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' నిలిచింది. కానీ ఇప్పుడు ఆ రికార్డును చిరంజీవి అధిగమిం నట్లు ట్రేడ్ పండితులు చెబుతున్నారు. సంక్రాంతి సీజన్ లో వింటేజ్ బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేసే హీరోగా క్రేజ్ తెచ్చుకున్న మెగాస్టార్.. ఈసారి కూడా పండుగను తన ఖాతాలో వేసుకున్నారు. కేవలం 12 రోజుల్లోనే బన్నీ రికార్డును బ్రేక్ చేయడం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది.ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తోంది. నిన్న 13వ రోజు నాడు బుక్‌మైషో ప్లాట్‌ఫామ్‌లో ఏకంగా 101.79కే టికెట్లు అమ్ముడవ్వడం మెగాస్టార్ స్టామినాకు నిదర్శనం. ట్రేడ్ లెక్కల ప్రకారం.. ఈ సినిమా ఇప్పటివరకు రూ. 255 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఈ వసూళ్లతో అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' సాధించిన రూ. 250 కోట్ల రికార్డును ఈ సినిమా దాటేసింది.ఈ రేసులో విక్టరీ వెంకటేష్ కూడా గట్టి పోటీ ఇచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కూడా సుమారు రూ. 245 కోట్ల మార్కును అందుకుని మూడో స్థానంలో నిలిచింది. మూడు కూడా పండగ సీజన్ లో వచ్చినవే, టాప్ 3 లిస్టులోకి చేరడం విశేషం.

## ఆ బ్యూటీతో మెగాస్టార్ మూవీ చేస్తే బ్లాక్ బస్టర్ పక్కా.. ఎవరా లక్కీ లేడీ



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం ఫుల్ సంతోషంలో ఉన్నారు. సంక్రాంతి పండుగను సందర్భంగా ఆయన నటించిన " మన శంకర వరప్రసాద్ గారు" ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసు కుపోతోంది. ఈ చిత్రంతో అటు మాస్, ఇటు ఫ్యామిలీ అలరించారు. అంతే కాకుండా చిరు కెరీర్‌లోనే తొలిసారి రూ.300 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించారు. మొత్తానికి వింటేజ్ బాస్ ఈజ్ బ్యాక్ అంటూ అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ఈ విజయంతో చిరు నెక్ట్స్ ప్రాజెక్ట్ పై అంచనాలు భారీగా పెరిగాయి.కాగా ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వగా.. లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటించింది. కేథరిన్ ముఖ్య పాత్ర పోషించగా.. భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చారు. అలానే ఈ మూవీని చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల, నిర్మాత సాహు గారపాటి తమ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, షైన్ స్క్రీన్ బ్యానర్లపై నిర్మించారు. అయితే ఇప్పుడు అనూహ్యంగా సోషల్ మీడియాలో జోరుగా ఓ చర్చ నడుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి మూవీలో ఆ నటి ఉంటే హిట్ పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఆ నటి ఎవరా అని అంతా తెగ కామెంట్స్ చేస్తూ డిస్కషన్ చేస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి సినిమాల్లోకి తిరిగి వచ్చిన తర్వాత వరుసగా ఇది మూడో విక్టరీ. ఖైదీ నెం.150, వాల్తేర్ వీరయ్య, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. మిగితా సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. దీంతో హిట్ సినిమాలకు ఒకే కామన్ పాయింట్ ఉందని కొందరు అభిమానులు చెబుతున్నారు. అదే.. నటి క్యాథరిన్ ట్రెసా. వాల్తేర్ వీరయ్య, మన శంకర పాత్రలు పోషించింది.